నేటి కందం- నేటికి అందం

ద్విగుణీకృత శక్తులతో
ప్రగతిని కాంక్షించు చంద్రబాబు కుశలుడై
తగదీరగ జాతి కొసగె
నగగ "విజను రెండు వేల నలుబది యేడు"న్ !!
(చంద్రబాబు నాయుడు గారు
"విజన్ 2047" ను విడుదల చేశారు)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

వినియోగ సంస్కృతి
విహారాల్లో నేడు జనం
డబ్బున్నా లేకున్నా
డాబు దర్జా దృష్టి ఘనం
వ్యాపారం ప్రలోభల్తో
విచ్చలవిడి తిరుగే నేడు
సగటు జీవి సంపాదన
సర్వస్వం కొరుగే చూడు

చురక

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 29-8-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :32 సంచిక:23 పేజీలు:6 వెల: రూ.1/-

40గేట్లు ఎత్తివేత

గోదావరిఖని, ఆగష్టు 28: "శ్రీపాద సాగర్ ఎల్లంపల్లి" ప్రాజెక్టుకు వరద నీరు భారీగా చేరుతోంది. ఈ రోజు 7 లక్షల 72 వేల 924 క్యూసెక్కులు చేరుతోంది. ప్రస్తుతం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి 40 గేట్లను ఎత్తి దిగువకు 7 లక్షల 16 వేల 702 క్యూసెక్కుల దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గంట గంటకు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద తాకిడి పెరుగుతుంది.

నేటి రాత్రికి ఎనిమిది లక్షల క్యూసెక్కుల అవుట్‌ఫ్లోకి అవకాశం..

ఎల్లంపల్లి నుంచి గురువారం రాత్రి వరకు సుమారుగా 8 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసే పరిస్థితులు ఉన్నట్లు ప్రాజెక్టు ఫ్లడ్ మానిటరింగ్ అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన గేట్లు ఎత్తేశారు. ఈ ప్రాజెక్టు నుండి 3 లక్షల 50 వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

దీనికి తోడు కడెం ప్రాజెక్టుకు సంబంధించిన గేట్లను కూడా ఎత్తివేసి 46296 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు రిజర్వాయర్ కు భారీగా వరద తాకిడి ఏర్పడుతుంది. దీంతో గోదావరి నది కి ఇరువైపులా వరద ప్రవాహం పెరిగింది. గోదావరి పరివాహక ప్రాంతంలోని మత్స్యకారులు, పశువుల కాపరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని గురువారం రోజున ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన ఫ్లడ్ మానిటరింగ్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

భారీ వర్షాలు.. జేఎన్టీయూ పరిధిలో పరీక్షలు వాయిదా

హైదరాబాద్, ఆగష్టు 28: భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో హైదరాబాద్ జేఎన్టీయూ కీలక నిర్ణయం తీసుకుంది. జేఎన్టీయూ పరిధిలో రేపు, ఎల్లుండి జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. వాయిదా పడిన పరీక్షల తదుపరి తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నారు.

ఇప్పటికే తెలంగాణ యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీల పరిధిలో అన్ని పరీక్షలు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు మరో రెండు రోజులు సెలవులు ప్రకటించారు.

క్రీడలతో పని ఒత్తిడి నుంచి ఉపశమనం

-ఉద్యోగులకు నిరంతరం క్రీడా పోటీలు
- రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పసి పిల్లలనుండి పండు ముదుసలి వరకు అన్ని వర్గాల వారు క్రీడా మైదానాల వైపు ఆకర్షితులయ్యే విధంగా తెలంగాణ ప్రభుత్వం క్రీడా శాఖ కృషి చేస్తుందని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. జాతీయ క్రీడ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు ఎల్బీ ఇండోర్ స్టేడియంలోఉ ద్యోగుల ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన క్రీడా విధానంలో ఎటువంటి వివక్షత లేకుండా అన్ని వయసుల వారు వర్గాల వారు క్రీడల్లో పాల్గొనే విధంగా కార్యాచరణ రూపొం దించామని తెలిపారు.అనునిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులకు ఉ పశమనానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని, ఉద్యోగులు ఆరోగ్యకరంగా ఉంటే ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలవుతాయి అని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో క్రీడా ప్రోత్సాహక ప్రభుత్వం అన్ని వర్గాలకు క్రీడల్ని అందుబాటులోకి తేవాలని కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా క్రీడా పోటీలు నిర్వహించామని అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా పోటీలు నిర్వహించడమే కాకుండా ప్రతి సంవత్సరం కూడా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉ ద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు, టీజీవో కార్యదర్శి సత్యనారాయణ సచివాలయం ఉ ద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి ప్రేమ్ దేవేందర్, భాగ్యనగర్ టీఎన్జీవో అధ్యక్షులు సత్యనారాయణ హైదరాబాద్ టీజీవో అధ్యక్షుడు కృష్ణ యాదవ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాస్య నాయక్ కార్యదర్శి ఖాదీర్ హుస్సేన్ వివిధ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు కోచెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

29 న గచ్చిబౌలి లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

హాకీ మాంత్రికుడు స్వర్గీయ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో రేపు ఆగస్టు 29 గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను జరపడానికి స్పోర్ట్స్ అథారిటీ ఏర్పాట్లు చేసింది. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో ఇటీవల వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను సన్మానించడం తోపాటు వివిధ క్రీడా సంబంధిత కార్యక్రమాలు ను ఏర్పాటు చేశారు. అర్జున ద్రోణాచార్య అవార్డు గ్రహీతలతో పాటు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమం లో పాల్గొంటున్నారని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు

పొంగుతున్న వాగులు.. ముసుగుతున్న పొలాలు

భూపాలపల్లి,ఆగష్టు 28: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాగులు, వంకలు ఉధృతంగా పొంగిపొర్లుతున్నాయి. గురువారం జిల్లాలో 634.0 మి.మీ వర్షపాతం నమోదైంది. వరద లతో రహదారు లపై నీరు చేరిన చోట్ల, కాజ్‌వేల వద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు, వాహనదారులు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మోరంచ వాగు ప్రమాదకర స్థాయికి చేరుకొని ప్రవహిస్తుండటంతో భూ పాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు నీటి ఉధృతిని పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు.

గణపురం మండలంలోని నగరం పల్లి గ్రామంలో మొసర్లకుంట వాగు తెగడంతో మోరాంచపల్లి వద్ద మోరాం చ వాగు గురువారం మొదటి ప్రమాద హెచ్చరిక వద్ద ప్రవహిస్తోంది. మోరంచ పరివాహక పంట పొలాలు నీట మునిగాయి. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి అవస రమైన జాగ్రత్తలు తప్పనిసరిగా చేపట్టా లని కలెక్టర్ అధికారులకు సూచిం చారు. అలాగే మహాముత్తారం మండ లం నిమ్మగూడెం, పెగడపల్లి గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగుకు నీటి ప్రవాహం ఎక్కువగా వస్తున్నందున ప్రజల రాకపోకలు నియంత్రణకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను అడ్డుగా పెట్టి వాహనాల రాకపోకలు సైతం నిలిపివేశారు.

తెలంగాణకు గుండెకాయ ఎల్లంపల్లి ప్రాజెక్ట్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చిస్తాం

పెద్దపల్లి, ఆగస్టు 28: తెలంగాణకు గుండెకాయ, గోదావరి జలాలకు ప్రాణవాయు ఎల్లంపల్లి ధర్మారం మండలం ప్రాజెక్టు అని

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా లోని ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ కుంగిపోయిందని, దీనిపై అసెంబ్లీలో చర్చిస్తామని సీఎం అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో సాంకేతిక నైపుణ్యంతో నిర్మించడం వల్ల ఎల్లంపల్లి ప్రస్తుతం తెలంగాణకు వరప్రదాయినిగా మారిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో సాంకేతిక లోపాల వల్లే మేడిగడ్డ కూలిపోయిం దన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ లో సైతం సాంకేతిక లోపాలు ఉ న్నందువల్లే వాటిలో నీళ్లు అందుకే నింపడం లేదన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీరు వస్తోందని, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో పై అధికారులు సీఎంకు వివరించారు. నిర్మాణంలో లోపాలు ఉన్నందు వల్లే బ్యారేజీ కుంగిపోయిందని, మేడిగడ్డ బ్యారేజీలో నీటిని నింపితే కూలిపోయే ప్రమాదం ఉందని, దాంతో ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.వేలాది ఎకరాలు నీట మునిగే అవకాశాలున్నాయని, నిర్మాణ లోపాలు ఉన్నాయని నివేదికలో తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలపై ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని పేర్కొన్నారు. సీఎం వెంట భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉ త్తంకుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌తో పాటు పలువురు అధికారులు, నాయకులు ఉన్నారు.

మహారాష్ట్రలో భారీ భవనం కూలి 15 మంది మృతి



ముంబయి ఆగస్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహారాష్ట్రలోని పాల్‌ఘర్ జిల్లాలో భారీ భవనం కూలిపోయింది. విరార్ ప్రాంతంలోని విజయ్‌నగర్‌లో నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో 15 మంది మృతి చెందారు. పలువురు గాయపడడంతో ఆస్పత్రికి తరలి ంచారు. క్షతగాత్రులలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. బుధవారం అర్ధరాత్రి సమయంలో భవనం కూలిపోయిందని స్థానికులు వెల్లడించారు. ఎన్ డిఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీస్తున్నారు. నాలుగు అంతస్తుల భవనంలో 50 ఫ్లాట్లు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. భవనంలోని నాలుగో అంతస్తులో ఓ చిన్నారి తొలి పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటుండగా భవనం కూలిపోయింది. 12 ఫ్లాట్లు కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు. నివాసితులు, అతిథులు శిథిలాల్లో చిక్కుకుపోయారు. పాల్‌ఘర్ జిల్లా కలెక్టర్ డా. ఇందు రాణి జాఖర్ ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఇంకా ఎవరైనా శిథిలాల్లో చిక్కుకుపోయి ఉ ండొచ్చనే అనుమానంతో ఎన్ డిఆర్ఎఫ్, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టాయని కలెక్టర్ తెలిపా రు. కుప్పకూలిన భవనం ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఎనిమిది మంది వ్యక్తులను గుర్తించారు.

ఫీజుల కోసం ట్రస్ట్ బ్యాంకు వద్దు.. స్కాలర్ షిప్స్ ఫీజు బకాయిలు చెల్లించాలి

-119 బి.సి గురుకులాలు, 100 బి.సి కాలేజి హాస్టళ్ళు మంజూరు చేయాలి
-తెలుగు సంక్షేమ భవన్ ను ముట్టడించిన బిసి విద్యార్థి సంఘం

హైదరాబాద్ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు 6000 కోట్లు వెంటనే చెల్లించాలని 100 బిసి కాలేజీ హాస్టలు మంజూరు చేయాలనీ, 119 బి.సి గురుకులాలు మంజూరు చేయాలనీ, బి.సి. గురుకుల పాటశాలలో 20 శాతం సీట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బీచి విద్యార్థి బజినిఇష్ట్రజీఏ రాష్ట్ర అధ్యక్షులు వేముల రామ కృష్ణ నేతృత్వం లో వేలాది మంది విద్యార్థులు హైదరా బాద్ లోని మాసాబ్ ట్యాంక్ వద్ద తెలుగు సంక్షేమ భవన్ ముట్టడించ ారు.. గుంపులు గుంపులుగా విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు, పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావ డంతో పోలీసు బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు.ఈ ముట్టడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ- ఏంటో ముఖ్యమైన స్కాలర్ షిప్ , ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీల పిల్లలు, మెడిసన్, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీలు చదువుతున్నారు, సమాజంలో గుణాత్మకమైన మార్పు ప్రారంభమైంది చైల్డ్ లేబర్, అరికట్టబడింది, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యా చదువుకుంటున్నారు ఈ గుణాత్మకమైన మార్పును ఆహ్వానించేది పోయి చదువు కోకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు.ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉ ద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీ జులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారన్నారు.అలాగే ప్రస్తుతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ గురుకుల పాఠశాలలో సీట్లు లభించక తెలుగు సంక్షేమ భవన్ చుట్టూ రోజుల తరబడి ప్రజలు తిరుగుతున్నారు సంబంధిత అధికారులు పట్టించుకోలేకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. వసతి సౌకర్యం ఉన్నచోట అదనపు సెక్షన్లు ప్రారంభించాలని అలాగే ప్రతి క్లాసులో 20% సీట్లు అదనంగా పెంచాలని కోరారు.ఇక బీసీ కాలేజీ హాస్టల్ లో సీట్లు దొరకగా విద్యార్థులు రైల్వేస్టేషన్లో, బస్టాండ్లలో, స్నానాలు చేస్తూ రాత్రి పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందుకుగాను కొత్తగా 100 బీసీ కాలేజీ హాస్టల్లు మంజూరు చేయాలని ప్రస్తుతం ఉన్న 20% సీట్లు పెంచాలని కోరారు.

ఈ ముట్టడిలో కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రంగ రెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్ గౌడ్, రాజు నేత,నిఖిల్, యన్.రవి కుమార్ యాదవ్, రవి గుజ్జ కృష్ణ, నంద గోపాల్, సుదాకర్ ముదిరాజ్,లతో పాటు అనేకమంది విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హైదరాబాద్ ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 28:తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆంధ్రజ్యోతితో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. భారత హోమ్ మంత్రిత్వ శాఖ దీనిపై మానిటరింగ్ చేస్తుందన్నారు. రాష్ట్రానికి అవస రమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కేంద్రం అన్ని జిల్లాల వారీగా అందుబాటులో ఉంచిందని చెప్పారు. తాను ఎప్పటికప్పుడు కేంద్రానికి అన్ని విషయాలు చెప్తున్నానని, ఉత్తర తెలంగాణలోని చాలా జిల్లాల్లో జాతీయ రహదారులు దెబ్బతిన్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 'పలుచోట్ల రైల్వే లైన్లు దెబ్బతిన్నాయి. వీటన్నిటి రెగ్యులర్ గా మరమత్తులు చేసేలా చూస్తున్నాం. మరో రెండు రోజులు భారీగా వర్షాలు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ఉండాలి. హైదరాబాద్ ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యవస్తంగా ఉంది. వాటర్ వర్క్స్ డిపార్మెంట్ లో నిధులు లేనందున చిన్న చిన్న పనులు కూడా కావడం లేదు.' అని కిషన్ రెడ్డి అన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి మంచి స్పందన

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ప్రజావాణి కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధుల కార్యక్రమంలో భాగంగా గురువారం గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రం లో ఆయన పాల్గొన్నారు.అనంతరం మీడియా సమావేశం లో మాటాడుతూ రేషన్ కార్డు,డబుల్ బెడ్ రూం,రుణమాఫీ సమస్యలపై నా దృష్టికి తీసుకొని రావడం జరిగింది ప్రజావాణి కార్యక్రమం ఇది మంచి కార్యక్రమం గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇవ్వలేదుబిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలను పట్టించుకోలేదుమా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందిడబుల్ బెడ్ రూం ఇల్లు నియోజకవర్గానికి మొదటి దఫాలో 3500 ఇళ్లు ఇవ్వడం జరుగుతుందిగత ప్రభుత్వ హయంలో రేషన్ కార్డుల పంపిణీ చేయలేదుకనీసం రేషన్ కార్డుల్లో పేర్లు ఎక్కించడం,లేని వారివి తొలగించడం లేదు....అందుకే ఇప్పుడు ప్రభుత్వం పై చాలా బర్డెన్ పడుతుందన్నారు.సిద్దిపేట,సిరిసిల్ల,గజ్వేల్ లో మాత్రమే గత ప్రభుత్వ హయంలో అభివృద్ధి చెందాయిమా ప్రభుత్వ హయంలో అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చేస్తాంలక్ష కోట్ల రూపాయలు వెచ్చించి కాళేశ్వరం కట్టారు... పాలమూరు రంగారెడ్డిని ప్రాజెక్టు పూర్తి చేయలేదుగత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను పూర్తిగా విస్మరించిందిఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు హరీష్ రావు హిమయత్ సాగర్ నిండటం వల్ల మూసి పైన మాట్లాడి ఉంటారు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి రాజకీయాలు చేస్తున్నారు హరీష్ రావు నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్న వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డిప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలను ఆదుకోవటానికి సిద్ధంగా ఉందిబీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు మా ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందికేసీఆర్ అనుభవం ఉన్న వ్యక్తి అసెంబ్లీకి రావాలని,కాళేశ్వరంపై కేసీఆర్ స్పందించాలన్నారు.

కేంద్ర పథకాలే రాష్ట్రానికి దిక్కు

- రాష్ట్ర ఖజానా ఖాళీ తో కుంటు పడిన అభివృద్ధి
-బీజేపీ పాలన కోసం ప్రజల తహతహ
-ఎన్నికలు ఏవైనా బీజేపీదే హవా అంటున్న రచ్చ శ్రీనివాస్

యాదగిరిగుట్ట,ఆగస్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బిజెపి పాలన కోసం గ్రామాల ప్రజలంతా ఎదురుచూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేస్తున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో బిజెపి సత్తా చాటుతుందని అన్నారు. దేశంలో అత్యధిక సభ్యత్వం గల పార్టీల్లో బిజెపి అగ్రస్థానంలో ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గంలోని పట్టణాలలో ఇతర పార్టీలకన్నా బిజెపికి అత్యధిక ఓట్లు వచ్చాయన్నారు. అంతేకాకుండా మేజర్ గ్రామపంచాయతీలో కూడా తమ పార్టీకి ఆదరణ పెరిగిందన్నారు. జడ్పిటిసి ,ఎంపీటీసీ, ఎంపీపీ, మున్సిపల్, గ్రామపంచాయతీ.. ఎన్నికలు ఏవైనా సరే బిజెపిదే హవా అని అన్నారు. దేశ విదేశాలలో త్వరితగతిన ప్రధాని నరేంద్ర మోడీ హవా ఎలా పెరుగుతూ వచ్చిందో... అలాగే దేశంలోనూ బిజెపికి ప్రజాదరణ పెరుగుతూ వస్తోందని.. అనేక రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు దీన్ని సూచిస్తున్నాయన్నారు.

రాష్ట్ర ఖజానా ఖాళీ అయి కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టుకుంటూ వస్తుందని రచ్చ శ్రీనివాస్ అన్నారు. ప్రజలలో రాజకీయ పరిణితి గణనీయంగా పెరిగిందని.. రేషన్ సరఫరాతో సహా ఏ పథకం తీసుకున్నా అందులో సింహభాగం నిధులు కేంద్రానివే నని ప్రజలు గుర్తించడం ప్రారంభమైందని.... కేంద్ర పథకాలకు కాంగ్రెస్ ముసుగు తొడిగే ప్రయత్నాన్ని ప్రజలు ఈసడించు కుంటున్నారని చెప్పారు. కేంద్ర పథకాలన్నీకూడా గ్రామీణ ప్రజల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండటంతో... ఇప్పటివరకు టిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనను చూసిన ప్రజలు ఇక బిజెపి పరిపాలన కోసం గ్రామీణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు.

గుట్టలో మూడు వాటర్ ట్యాంకులు

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర బిజెపి ప్రభుత్వ నిధులతోనే మూడు మంచినీటి ట్యాంకులు నిర్మాణం కాబోతున్నాయని రచ్చ శ్రీనివాస్ తెలిపారు. గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు రాష్ట్రం కేంద్రం పైన పూర్తిగా ఆధారపడి ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువకులు, విద్యార్థులు , కార్మికులు ఇలా అందరి సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వానివేనని అన్నారు. విద్య, వైద్యరంగ అభివృద్ధికి బిజెపి చేస్తున్న కృషిని ప్రజలు క్రమంగా గుర్తించడం ప్రారంభించారన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడాన్ని బిజెపి సహించదన్నారు. పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను బిజెపి ఎంపిక చేయటం అందరికీ తెలిసిందే అన్నారు.

ఆలేరులో కమలవికాసమే

ఆలేరు నియోజకవర్గంలో నియోజకవర్గం ,మండలం ,పట్టణం ,గ్రామీణ స్థాయిలోనూ బిజెపి సంస్థాగతంగా బలోపేతంగా ఉందని రచ్చ శ్రీనివాస్ అన్నారు. ప్రతి సమస్య పైన పోరాడే బిజెపి శ్రేణులను చూసి ఇతర పార్టీలు జంకుతున్నాయన్నారు. తమ పార్టీలో ఎన్నికల్లో పోటీ చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేసే నాయకత్వం తమ బిజెపికి ప్రధాన ఆకర్షణ అన్నారు. ఇతర పార్టీల మాదిరిగా తమ పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోదని, సొంతంగానే అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకో సత్తా ఉందని స్పష్టం చేశారు.

రాయగిరి స్టేషన్ అభివృద్ధి

2016బి 17లో రూ. 330 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఘట్కేసర్ నుండి రాయగిరి వరకు ఎంఎంటీఎస్ రైలు పొడిగించే ప్రాజెక్టు కాస్త గత టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ,అసమర్థత కారణంగా కాలయాపన జరిగిందని రచ్చ శ్రీనివాస్ అన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వమే అమృత్ భారత్ పథకం కింద... పెరిగిన అంచనా వ్యయంతో సొంతంగానే ఎంఎంటీఎస్ రైలు రాయగిరి వరకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తోందన్నారు. యాదాద్రి రైల్వే స్టేషన్ గా నామకరణం పొందిన రాయగిరి రైల్వే స్టేషన్ ను దాదాపు 25 కోట్లతో ఆధునికరిస్తున్న పనులు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. పనులు పూర్తయితే సికింద్రాబాద్ నుండి యాదగిరిగుట్టకు కేవలం 20 రూపాయల టికెట్ తో యాత్రికులు వచ్చే వీలు కలుగుతుందన్నారు.

చురుకైన మెదడు బలమైన శరీరంలో ఉంటుంది !

(29 ఆగస్టు "జాతీయ క్రీడా దినోత్సవం" సందర్భంగా)

భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు, హాకీ విజర్డ్, లేదా హాకీ మెజీషియన్ అనే పలు పేర్లతో పిలువబడే భారత వీర సైనికుడు, భారత హాకీ జట్టుకు నాటి నాయకుడు అయిన మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా ప్రతి ఏట 29 ఆగస్టు రోజున దేశవ్యాప్తంగా "జాతీయ క్రీడా దినోత్సవం" లేదా "నేషనల్ స్పోర్ట్స్ డే" పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. దేశ ప్రజలకు, ముఖ్యంగా స్టూడెంట్స్, యువతీయువకుల దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడం, క్రమశిక్షణ, పట్టుదల, ధైర్యం, స్నేహం, సమానత్వం, క్రీడా విలువలను కాపాడడం, ఆటలతో ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, క్రీడా ప్రతిభతో దేశ ఖ్యాతిని ఇనుమడింపజేయడం, జట్టు స్ఫూర్తిని పెంపొందించుకోవడం, జాతి ఐక్యతను పెంపొందించడం, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వాన్ని అలవర్చుకోవడం లాంటి ప్రయోజనాలను సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం అనే లక్ష్యంతో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది.

హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ::

29 ఆగస్టు 1905న ప్రయాగ్‌రాజ్, యూపీలో జన్మించిన ధ్యాన్ చంద్ పాఠశాల విద్య అనంతరం 1922లో భారత ఆర్మీలో సైనికుడిగా చేరడం, తన సీనియర్ అధికారి ఎస్.ఎం. తివారీ ప్రేరణ, శిక్షణలతో హాకీ బ్యాట్ చేతపట్టి ప్రాక్టీసు చేయడం, ఆట పట్ల ఆసక్తి పెరిగి మంచి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం, అద్భుత ఆట తీరును ప్రదర్శించి క్రీడాకారుల దృష్టిని ఆకర్షించడం చూస్తుండగానే జరిగి పోయాయి. మూడు ఓలంపిక్ బంగారు పతకాలు పొందిన భారత హాకీ జట్టులో ప్రధాన ఆటగాడిగా, 1936 బెర్లిన్ ఓలంపిక్స్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా సేవలు అందించిన ధ్యాన్ చంద్ ఆర్మీలో పదేన్నతులను త్వరత్వరగా పొందుతూ అధికారి హోదా మేజర్ స్థాయికి ఎదిగాడు. తన క్రీడా జీవితంలో 1926 నుంచి 1948 వరకు 400లకి పైగా అంతర్జాతీయ స్థాయిలో గోల్స్ చేయడంతో పాటు పలు జాతీయ స్థాయి పోటీల్లో 1,000 వరకు గోల్స్ చేయడం ధ్యాన్ చంద్‌కు మాత్రమే ప్రత్యేకతగా చెప్పుకోవాలి. ఆయన చూపిన అద్భుత క్రీడా ప్రతిభకు గుర్తింపుగా ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా పాటించడం 2012 నుంచి ప్రారంభం అయ్యింది. ధ్యాన్ చంద్ క్రీడా ప్రతిభకు మురిసి పోయిన భారత ప్రభుత్వం 1956లో ఆయనకు పద్మ భూషణ్ పురస్కారం అందజేయడం సముచితంగా ఉన్నది.

2025 జాతీయ క్రీడా దినోత్సవం-2025 ఇతివృత్తం:

భారత ప్రభుత్వం 2025 జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 29 నుంచి 31 ఆగస్టు వరకు మూడు రోజుల పాటు క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. 2025 జాతీయ క్రీడా దినోత్సవం ఇతివృత్తంగా "సమ్మిళిత సమాజ నిర్మాణం, శాంతియుత సమాజ స్థాపనకు క్రీడలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికీ గంట పాటు మైదాన క్రీడలు ఆడాలని "ఎక్ గంట, ఖేల్ కే మైదాన్ మే" అంటూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు ఇవ్వడం సముచితంగా ఉన్నది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రతి ఏట అత్యుత్తమ క్రీడాకారులకు ఖేల్ రత్న, ద్రోణాచార్య, అర్జున అవార్డులను అందించడం ఒక సదాచారంగా వస్తున్నది.

నేటి యువత వీడియో గేమ్స్ పట్ల చూపుతున్న ఆసక్తితో క్రీడలకు దూరం అవుతున్నారు. విద్యాలయాల్లో కూడా మార్కులు, ర్యాంకులు అంటూ యువతను క్రీడలకు దూరం చేయడం జరుగుతోంది. చిన్నతనం నుంచే స్మార్ట్‌ఫోన్ తెరలకు అతుక్కుపోతున్న పిల్లలు స్థూలకాయులుగా మారి అనారోగ్యాల బారిన పడుతున్నారు. మైదాన క్రీడల పట్ల నేటి పిల్లలకు చిన్నతనంలోనే ఆసక్తి జూదాలను నాటాలి. ఆటలతో శారీరక ఆరోగ్యం, మానసిక చురుకుదనం పెరుగుతాయనే అవగాహనను తల్లిదండ్రులు, క్రీడా ఉపాధ్యాయులు, పౌర సమాజం కల్పించాలి. ఆట స్థలాలన్నీ యువ క్రీడాకారులతో నిండిపోవాలి. భారత త్రివర్ణ పతాకాన్ని ప్రపంచ క్రీడా యవనికపై రెపరెపలాడే స్థాయికి చేర్చాలని కోరుకుందాం. రేపటి ఆరోగ్య భారత్ నిర్మాణానికి నేటి పిల్లలు, యువత అవిరళ కృషి చేయాలని కోరుకుందాం, అలాంటి క్రీడాకారులను ప్రోత్సహిద్దాం, పురస్కారాలు అందజేద్దాం.

-డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

రాబోయే కాలంలో భవిష్యత్ పరిశ్రమలపై దృష్టి సారిస్తాం: ప్రధాని

న్యూఢిల్లీ, ఆగష్టు 28:స్వచ్ఛ ఇంధన రంగంలో భారత్ ఆత్మనిర్భర్‌గా మారే దిశలో ఒక కీలక ఘట్టంగా నిలిచిపోనున్న హరిత రవాణా కార్యక్రమాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ గుజరాత్‌లోని హన్సల్‌పూర్‌లో ప్రారంభించారు. గణనాథుని పండుగ వాతావరణం మధ్య 'మేడిన్ ఇండియా' ప్రయాణంలో ఇది కొత్త అధ్యాయంగా ప్రధాని పేర్కొన్నారు. "భారత్‌తో తయారీ, ప్రపంచం కోసం తయారీ" అనే ఉమ్మడి లక్ష్యం వైపు ఇదొక ముఖ్యమైన ముందడుగు అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో తయారయ్యే ఎలక్ట్రిక్ వాహనాలు ఈ రోజు నుంచి 100 దేశాలకు ఎగుమతి అవుతాయని తెలిపారు. దేశంలో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోట్ తయారీని కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్, జపాన్ మధ్య స్నేహానికి ఈరోజు కొత్త కోణాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. భారత ప్రజలందరితో పాటు జపాన్, సుజుకీ మోటార్ కార్పొరేషన్‌కు తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

భారత్ విజయగాథకు బీజాలు 12-13 సంవత్సరాల కిందటే పడిన విషయాన్ని గుర్తు చేసిన ప్రధాని.. 2012లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మారుతీ సుజుకీకి హన్సల్‌పూర్‌లో భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఆ సమయంలో కూడా ఆత్మనిర్భర్ భారత్, భారత్‌లో తయారీ అనే దార్శనికతలు ఉన్నాయని ప్రధానంగా చెప్పారు. ఆ కాలంలో పడిన తొలి అడుగులే ఇప్పుడు దేశానికి ఉన్న లక్ష్యాలను నెరవేర్చటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్యానించారు.

దివంగత శ్రీ ఒసాము సుజుకీతో తనకున్న జ్ఞాపకాలను మోదీ గుర్తు చేసుకున్నారు. భారత ప్రభుత్వం ఆయనను పద్మవిభూషణ్ అవార్డుతో గౌరవించిందన్నారు. భారత్‌లోని మారుతీ సుజుకీ విషయంలో శ్రీ ఒసాము సుజుకీ కలిగి ఉన్న ప్రణాళికలు విస్తృత స్థాయిలో అమలవటం పట్ల ప్రధానమంత్రి మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

''భారత్ ప్రజాస్వామ్య శక్తినీ, జనాభా విషయంలో సానుకూలతనూ కలిగి ఉంది. దేశంలో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి కూడా ఉంది. ఇది అన్ని పక్షాలకు లాభం చేకూర్చే పరిస్థితిని సృష్టిస్తుంది" అని మోదీ ప్రధానంగా చెప్పారు. 'సుజుకీ జపాన్' కంపెనీ భారత్‌లో వాహనాలను తయారు చేస్తోందని, వీటిని తిరిగి జపాన్‌కు ఎగుమతి చేస్తోందని ప్రధానంగా పేర్కొన్నారు. ఇది భారత్-జపాన్ సంబంధాల శక్తిని మాత్రమే కాకుండా ప్రపంచ కంపెనీలకు భారత్ విషయంలో పెరుగుతోన్న నమ్మకాన్ని కూడా తెలియజేస్తోందని ప్రధాని వ్యాఖ్యానించారు. మారుతీ సుజుకీ వంటి కంపెనీలు 'భారత్‌లో తయారీ'కి ప్రచారకర్తలుగా మారాయని ఆయన పేర్కొన్నారు. వరుసగా నాలుగు సంవత్సరాలుగా మారుతీ సుజుకీ భారతదేశపు అతిపెద్ద కార్ల ఎగుమతిదారుగా ఉందని అన్నారు. నేటి నుంచి ఈవీ ఎగుమతులు కూడా అదే స్థాయిలో ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ దేశాలలో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలు గర్వంగా 'మేడిన్ ఇండియా' అనే లేబుల్‌ను కలిగి ఉంటాయని అన్నారు.

ఎలక్ట్రిక్ వాహన వ్యవస్థలో అత్యంత కీలకమైన భాగం బ్యాటరీ అని చెబుతూ, కొన్ని సంవత్సరాల కింద వరకు భారత్ బ్యాటరీలను పూర్తిగా దిగుమతి చేసుకునేదని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీని బలోపేతం చేసేందుకు భారత్‌లో దేశీయంగా బ్యాటరీ ఉత్పత్తిని ప్రారంభించడం చాలా అవసరమని అన్నారు. ఈ దార్శనికతతోనే 2017లో టీడీఎస్‌జీ బ్యాటరీ తయారీ కేంద్రానికి శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. టీడీఎస్‌జీ తీసుకున్న కొత్త కార్యక్రమం కింద మూడు జపాన్ కంపెనీలు సంయుక్తంగా భారత్‌లో మొదటిసారిగా బ్యాటరీలను తయారు చేస్తాయని ప్రకటించారు. బ్యాటరీ సెల్ ఎలక్ట్రోడ్‌లు కూడా దేశంలోనే స్థానికంగా ఉత్పత్తి అవుతాయని తెలిపారు. ఈ స్థానికీకరణ దేశ స్వావలంబనకు శక్తినిస్తుందని ప్రధానంగా పేర్కొన్నారు. హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహన రంగ వృద్ధిని ఇది వేగవంతం చేస్తుందని అన్నారు. ఈ చరిత్రాత్మక ప్రారంభోత్సవానికి సంబంధించి శుభాకాంక్షలు తెలిపారు.

కొన్ని సంవత్సరాల కింద వరకు ఎలక్ట్రిక్ వాహనాలను కేవలం ప్రత్యామ్నాయంగా చూసేవారని మోదీ అన్నారు. పలు రకాల సవాళ్లకు ఖచ్చితమైన పరిష్కారాలను ఎలక్ట్రిక్ వాహనాలు అందిస్తాయని తాను విశ్వసిస్తున్నట్లు ప్రధానంగా పేర్కొన్నారు. గత సంవత్సరంలో చేపట్టిన సింగపూర్ పర్యటన సందర్భంగా పాత వాహనాలు, అంబులెన్సులను హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని తాను ప్రతిపాదించిన విషయాన్ని గుర్తు చేశారు. దీన్ని సవాలుగా స్వీకరించి కేవలం ఆరు నెలల్లోనే పనిచేసే ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేసినందుకు మారుతీ సుజుకీని ఆయన ప్రశంసించారు. హైబ్రిడ్ అంబులెన్స్ ప్రోటోటైప్‌ను తాను వ్యక్తిగతంగా పరిశీలించినట్లు తెలిపిన ఆయన.. ఈ హైబ్రిడ్ అంబులెన్సులు పీఎం ఈ-డ్రైవ్ పథకానికి సరిపోతాయని అన్నారు. ఈ రూ. 11,000 కోట్ల విలువైన పథకం కింద ఈ-అంబులెన్సుల కోసం కోసం ప్రత్యేక బడ్జెట్టు ఉన్నట్లు తెలిపారు. హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాల కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయని, పాత వాహనాలను మార్చేందుకు ఆచరణీయమైన పరిష్కారాన్ని అందిస్తాయని ప్రధానంగా పేర్కొన్నారు.

స్వచ్ఛ ఇంధనం, స్వచ్ఛ రవాణా అనేవి దేశ భవిష్యత్తును తెలియజేస్తాయని ప్రధానంగా చెప్పారు. ఈ విషయంలో జరుగుతున్న పనుల వల్ల భారత్ స్వచ్ఛ ఇంధనం, స్వచ్ఛ రవాణా విషయంలో నమ్మకమైన కేంద్రంగా తయారవుతోందని అన్నారు.

ప్రపంచ సరఫరా రవాణా వ్యవస్థ అంతరాయాలతో సతమతమౌతున్న తరుణంలో గత దశాబ్దం కాలంగా భారత్ తీసుకున్న విధాన నిర్ణయాలు అత్యంత ప్రభావవంతంగా పనిచేశాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. 2014లో దేశానికి సేవ చేసే అవకాశం లభించినప్పటి నుంచి ఈ పరివర్తనకు సన్నాహాలు మొదలయ్యాయని తెలిపారు. 'భారత్‌లో తయారీ' కార్యక్రమాన్ని తీసుకురావటం.. ప్రపంచ, దేశీయ తయారీదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం గురించి ప్రధానంగా ప్రస్తావించారు.

తయారీ రంగాన్ని సమర్థవంతంగా, ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంతో ఉండేలా తీర్చిదిద్దేందుకు భారత్ కృషి చేస్తోందని పునరుద్ఘాటించారు. ఈ దార్శనికతకు అనుగుణంగానే పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా తక్షణం ఉపయోగించుకునే వీలున్న (ప్లగ్ అండ్ ప్లే) మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం కింద అనేక రంగాల్లో తయారీదారులకు ప్రయోజనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రధాన సంస్కరణలను తీసుకువచ్చి, పెట్టుబడిదారులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించినట్లు శ్రీ మోదీ తెలిపారు. ఈ సంస్కరణలు భారత తయారీ రంగంలో పెట్టుబడి పెట్టడాన్ని ఇన్వెస్టర్లకు సులభతరం చేశాయని ఆయన అన్నారు. ఈ ప్రయత్నాల ఫలితాలు కళ్లకు కనిపిస్తున్నాయంటూ, ఈ పదేళ్లలోనే భారత్‌లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి సుమారు 500 శాతం మేర పెరిగిందని తెలిపారు.

మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 2014తో పోలిస్తే 2,700 శాతం మేర పెరిగిందనీ, రక్షణ రంగంలో ఉత్పత్తి కూడా గత దశాబ్ద కాలంలో 200 శాతాని కన్నా పెరిగిందనీ ప్రధానమంత్రి చెప్పారు. ఈ విజయం దేశమంతటా రాష్ట్రాలకు ప్రేరణగా నిలుస్తోందని, సంస్కరణ లతో పాటు పెట్టుబడి విషయంలో సంస్కరణలను ప్రవేశపెట్టడానికి సంబంధించి రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడి పూర్తి దేశానికి మేలు జరిగిందని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్త పెట్టుబడిదారులను ఆకర్షించడానికి వ్యాపార సౌలభ్యాన్ని పెంచే సంస్కరణలను, అభివృద్ధికి సహకరించే విధానాలను రూపొందించాల్సిందిగా రాష్ట్రాలకు శ్రీ మోదీ విజ్ఞప్తి చేశారు.

"భారత్ ఇక్కడితోనే ఆగిపోదు... ఇండియా చక్కగా రాణించిన రంగాల్లో మరింత ఎక్కువ ప్రావీణ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. ఈ ప్రగతికి ఊతంగా నిలిచేందుకే స్వదేశీ తయారీ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. భారత్ ఇక తన దృష్టిని భవిష్యత్తు అవసరాలను తీర్చగల పరిశ్రమలపై కేంద్రీకరిస్తుందని ఆయన అన్నారు. సెమికండక్టర్ పరిశ్రమ జోరందుకుంటున్న తీరును ఆయన వివరిస్తూ దేశవ్యాప్తంగా ఆరు ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారనీ, దేశంలో సెమికండక్టర్ తయారీని మరింత ముందుకు తీసుకుపోతామనీ వివరించారు.

కీలక ఖనిజాల కొరత కారణంగా వాహన పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపుతోందని శ్రీ మోదీ అన్నారు. ఈ రంగంలో జాతీయ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి 'జాతీయ కీలక ఖనిజాల మిషన్'ను ప్రారంభించిన సంగతిని ఆయన ప్రస్తావించారు. ఈ మిషన్‌లో భాగంగా, కీలక ఖనిజాల్ని గుర్తించడానికి 1200 కన్నా ఎక్కువ అన్వేషణ కార్యక్రమాలను దేశంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నారు.

వచ్చే వారంలో తాను జపాన్ వెళ్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. భారత్- జపాన్ సంబంధాలు దౌత్యబంధాలకు మించినవి. సంస్కృతితో పాటు పరస్పర నమ్మకం బలమైన పునాదిగా నిలిచి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఒక దేశం అభివృద్ధితోనే రెండో దేశం అభివృద్ధి కలిసి ఉందని రెండు దేశాలూ భావిస్తున్నట్లు తెలిపారు. మారుతీ సుజుకీతో మొదలైన ఈ ప్రయాణం ప్రస్తుతం బులెట్ ట్రైన్ వేగాన్ని అందుకొందని శ్రీ మోదీ చెబుతూ? భారత్-జపాన్ భాగస్వామ్యానికున్న పారిశ్రామిక సత్తాను వినియోగించుకొనే ప్రధాన కార్యక్రమం గుజరాత్‌లో మొదలైందన్నారు. వైబ్రంట్ గుజరాత్ శిఖరాగ్ర సదస్సును 20 ఏళ్ల కిందట ప్రారంభించినప్పుడు, జపాన్ ఒక కీలక భాగస్తురాలిగా ఉందని ప్రధానమంత్రి గుర్తుచేశారు. గుజరాతీయులు జపాన్ ప్రతినిధులపై చూపిన ఆదరణ అపూర్వమని ఆయన అన్నారు. పరిశ్రమకు సంబంధించిన నియమ నిబంధనలను సులభంగా అర్థం చేసుకొనేందుకు జాపనీస్ భాషలో ప్రచురించినట్లు ఆయన ప్రస్తావించారు. జపాన్ నుంచి వచ్చిన అతిథుల కోసం వారి దేశపు వంటకాలనే ఏర్పాటు చేశారన్నారు. జపాన్ దేశస్థులకు గోల్ఫ్ అంటే ఉన్న మక్కువను దృష్టిలో పెట్టుకొని, ఏడెనిమిది గోల్ఫ్ మైదానాలను రూపొందించారని కూడా ఆయన చెప్పారు. భారత్‌లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం జాపనీస్ భాషలో విద్యాబోధనకు ప్రాధాన్యాన్ని ఇస్తున్నాయని కూడా శ్రీ మోదీ తెలిపారు.

"భారత్ ప్రస్తుత ప్రయత్నాలు భారత్, జపాన్ ప్రజల మధ్య పరస్పర సంబంధాలను బలపరుస్తున్నాయి. నైపుణ్యాభివృద్ధిలోను, మానవ వనరుల పరంగాను ప్రస్తుతం రెండు దేశాలూ తమ తమ అవసరాలను నెరవేర్చుకొనే స్థితిలో ఉన్నాయి" అని ప్రధానమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాల్సిందిగా, ఇరు దేశాల యువజనుల రాకపోకలతో ముడిపడ్డ కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిందిగా మారుతీ సుజుకీ వంటి కంపెనీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

రాబోయే కాలంలో అన్ని రంగాల్లో పురోగమించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. భారత్ 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేందుకు ఈ రోజు ప్రారంభించిన కార్యక్రమాలు పునాది వేస్తాయన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో జపాన్ విశ్వసనీయ భాగస్వామిగా ఉంటుందని తాను నమ్ముతున్నానని చెబుతూ తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్రభాయి పటేల్, భారత్‌లో జపాన్ రాయబారి శ్రీ ఒనో కీచీ, సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధికారులతో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్ సుజుకీ మోటారు ప్లాంటులో రెండు చారిత్రక ఘట్టాలకు ప్రధానమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ రెండు ఘట్టాలూ 'భారత్‌లో తయారీ', 'స్వావలంబన భారత్' విషయంలో ప్రధానమంత్రి తన నిబద్ధతను సూచిస్తూనే కాలుష్యానికి చోటివ్వని రవాణా సాధనాల తయారీలో ప్రపంచ కూడలిగా భారత్ ఎదుగుతోందని చాటుతున్నాయి.

'భారత్‌లో తయారీ' విజయానికి ఒక ప్రధాన ఉదాహరణగా 'ఈ-విటారా'ను ప్రధానమంత్రి ప్రారంభించారు. ఇది సుజుకీ తీసుకువచ్చిన బ్యాటరీతో నడిచే మొదటి విద్యుత్తు వాహనం (బీఈవీ). భారత్‌లో తయారైన బీఈవీలను యూరోప్, జపాన్‌లతో పాటు వంద కన్నా ఎక్కువ దేశాలకు ఎగుమతి చేయనున్నారు. ఈ చారిత్రక మలుపుతో, భారత్ ఇక విద్యుత్తు వాహనాలకు సుజుకీ అంతర్జాతీయ తయారీ కూడలిగా మారినట్లయింది.

గుజరాత్‌లోని టీడీఎస్ లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంటులో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించడం ద్వారా భారత బ్యాటరీ అనుబంధ విస్తారిత వ్యవస్థ తరువాతి దశను కూడా ప్రధానమంత్రి ప్రారంభించినట్లయింది. ఈ ప్లాంటు తోషిబా, డెన్సో, సుజుకీల సంయుక్త సంస్థ. ఈ ప్లాంటు దేశీయ తయారీ స్థాయితో పాటు స్వచ్ఛ ఇంధన నవకల్పనను కూడా పెంపొందించనుంది. ఈ ప్లాంటు ప్రారంభ ఘట్టంతో బ్యాటరీల్లో 80 శాతానికి పైగా భారత్‌లోనే తయారు కానున్నాయి.

బెజవాడలో ఈగల్ వల

అమరావతి, ఆగష్టు 28: విజయవాడలో మరోసారి డ్రగ్స్ కలకలం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని కేంద్రంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడలో తరచూ డ్రగ్స్ ఆనవాళ్లు దొరకడం స్థానికులను ఆందోళన కలిగిస్తుంది. ఈ ఏడాది ఇప్పటికే మూడుసార్లు వివిధ సందర్భాలలో డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు తాజాగా గురువారం తెల్లవారుజామున ఎండిఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నం కి చెందిన అర్జల శ్రీ వాత్సవ్, బీ హావిలా అన్న ఇద్దరు విద్యార్థుల నుండి 19 గ్రాముల ఎండిఎంఏ ను మాచవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బెంగళూరు నుండి విశాఖపట్నంకు..

విశాఖపట్నంలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న శ్రీ వాత్సవ్, ఎంబీఏ పూర్తిచేసిన బి హావిలా ఇద్దరూ మంచి స్నేహితులుగా ఉంటూ డ్రగ్స్ కు అలవాటు పడ్డారు. ఇప్పటికే పలు దఫాలుగా వీరు డ్రగ్స్ ను సేవిస్తూ, ఎంజాయ్ చేస్తున్న తరుణంలో ఈజీ మనీ కోసం డ్రగ్స్ నష్టె దారుగా మారుదామని ఆలోచనలతో విశాఖపట్నం నుండి బెంగళూరుడ్రగ్స్ కొనుగోలు చేసేందుకు వెళ్లారు. అక్కడ సుమారు లక్ష రూపాయల విలువైన 19 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ కొనుగోలు చేసుకుని తిరుగు ప్రయాణం ప్రైవేటు ట్రావెల్స్‌లో విశాఖపట్నం వెళుతుండగా ఈగల్ టీమ్‌కు వచ్చిన పక్కా సమాచారంతో విజయవాడలోని మహానాడు రోడ్డు జంక్షన్ వద్ద గురువారం తెల్లవారుజామున 3:30 నిమిషాల ప్రాంతంలో బస్సు చెక్ చేసి వీరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరిని మాచవరం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : జడ్పీ సీఈఓ శోభారాణి

నల్గొండ, ఆగష్టు 28:విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ హౌసింగ్ పథకం లబ్ధిదారుల గృహాలను సందర్శించి, వారి సమస్యలు, తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్, ఏపీఓ కృష్ణమూర్తి, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, కారోబార్ భార్గవి, పాఠశాల ఉపాధ్యాయులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉంటాం

-హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ దాసరి శ్రీనివాసులు
-కమిషనరేట్ లో బాధ్యతలు స్వీకరణ
-కనకదుర్గమ్మ దర్శనం ప్రత్యేక పూజలు

అమరావతి, ఆగష్టు 28:అలనాటి హిందూ సాంస్కృతిక వైభవం, ధర్మనిరతి, సాంప్రదాయాలు విశ్వవ్యాప్తి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ దాసరి శ్రీనివాసులు పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నూతన చైర్మన్గా తిరుపతికి చెందిన దాసరి శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని గొల్లపూడిలో ఉన్న దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం లోని ట్రస్ట్ కార్యాలయంలో ఆయన ట్రస్ట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నట్లు చెప్పిన ఆయన, హైందవ సాంప్రదాయాలు సంస్కృతికి మరింత పేరు తెచ్చే విధంగా పనిచేస్తానని తెలిపారు.

కనకదుర్గమ్మ దర్శనం..

హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దాసరి శ్రీనివాసులు విజయవాడ లోని కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. గురువారం ఇంద్రకీలాద్రికి చేరుకున్న ఆయనకు ఆలయ కార్య నిర్వహణ అధికారి సీనా నాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి : బండ శ్రీశైలం

నల్గొండ, ఆగష్టు 28: విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం మునుగోడు కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల 25వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట మృతవీరులు విష్ణు వర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అనేక రకాల సమస్యలు పేరుకు పోయాయని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్మి

ధర్మారంలో భక్తులకు మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ

కరీంనగర్, ఆగష్టు 28:వినాయక చవితిని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో భక్తులకు స్థానిక సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ ఆధ్వర్యంలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం తయారు చేసిన మట్టి గణపతి భక్తులకు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలనే ఉద్దేశంతో సుమారు 500 పైగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశామని అన్నారు.

భక్తులంతా తమ ఇండ్లలో మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. గంగాధర ఎస్సై వంశీకృష్ణ

కరీంనగర్, ఆగష్టు 28: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వంశీకృష్ణ గురువారం ప్రకటనలో సూచించారు. ప్రభుత్వం జారీ చేస్తున్న వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు వెళ్లాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న వంతెనలపై, వరద ప్రవాహం ఉన్న రోడ్లపై ప్రయాణం చేయవద్దన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు , ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తెలియజేయండి. ఎత్తయిన ప్రదేశాల్లో, ఎత్తైన చెట్ల కింద ఉండవద్దని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించ వద్దన్నారు. చేపలు పట్టేవాళ్ళు చెరువులు, బావులు, కుంటలు,కాలువలు వద్దకు వెళ్ళవద్దని, రైతులు వ్యవసాయ పనుల కోసం బావులు, పొలాల్లోకి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలానీ, ఏదైనా ప్రమాదం జరిగితే దయల్ 100 చేసి పోలీసుల కి సమాచారం ఇవ్వాలని ఎస్సై వంశీకృష్ణ సూచించారు.

దేశవ్యాప్తంగా పాఠశాలల్లో 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆధార్ తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) లను సకాలంలో పూర్తి చేయాలని కోరిన యూఐడీఏఐ

న్యూఢిల్లీ, ఆగష్టు 28:దేశంలోని పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న దాదాపు 17 కోట్లమంది పిల్లల ఆధార్ తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) లను గుర్తించి, పూర్తి చేయడానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ), పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూడీఐఎస్ఈ+) వేదికపై కలసి పనిచేస్తున్నాయి.

ఆధార్‌లో ఎంబీయూ సమయానుగుణంగా పూర్తిచేయడం అనేది పిల్లల ఐదేళ్ల వయసులోనూ, మళ్ళీ పదిహేను సంవత్సరాల వయసులోనూ తప్పనిసరి అవసరం. ఇది ఆధార్‌లో పిల్లల బయోమెట్రిక్ డేటా కచ్చితత్వం, నమ్మకాన్ని కాపాడటంలో కీలకమైనది. ప్రస్తుతం, దాదాపు 17 కోట్ల మంది పిల్లల ఆధార్ నంబర్లలో తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ పెండింగ్‌లో ఉంది.

ఆధార్‌లో పిల్లల బయోమెట్రిక్స్ అప్‌డేట్ చేయడం చాలా ముఖ్యం. లేకపోతే, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల కింద లబ్ధి పొందడానికి, అలాగే నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి పోటీ పరీక్షలకు, విశ్వవిద్యాలయ పరీక్షలకు నమోదు చేసుకునేటప్పుడు వారికి ఇబ్బందులు తలెత్తవచ్చు.పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తరచుగా చివరి నిమిషంలో ఆధార్ అప్‌డేట్‌ల కోసం హడావిడి పడుతుంటారు, ఇది ఆందోళనకు దారితీస్తుంది. సకాలంలో బయోమెట్రిక్ అప్‌డేట్‌లను పూర్తి చేయడం ద్వారా దీనిని నివారించవచ్చు.

ఈ అవసరం గురించి వివరిస్తూ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు యూఐడీఏఐ సీఈఓ శ్రీ భువనేష్ కుమార్ లేఖ రాశారు. పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపులను నిర్వహించడం ద్వారా తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని వారిని కోరారు.

"పాఠశాలల ద్వారా శిబిరాలను నిర్వహించడం వల్ల పెండింగ్‌లో ఉన్న ఎంబీయూలను పూర్తి చేయడం వీలవుతుందనే అభిప్రాయం ఉంది. అయితే, విద్యార్థుల్లో ఎవరు బయోమెట్రిక్ అప్‌డేట్‌లను చేయించుకోలేదో పాఠశాలలకు ఎలా తెలుస్తుందనేది ప్రధాన ప్రశ్నగా మారింది. దీనికి యూఐడీఏఐ, భారత ప్రభుత్వ పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖలకు చెందిన సాంకేతిక బృందాలు కలిసి పనిచేసి, యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూడీఐఎస్ఈ+) అప్లికేషన్‌లో ఒక పరిష్కారాన్ని విజయవంతంగా అమలు చేశాయి. ఇప్పుడు అన్ని పాఠశాలలు పెండింగ్‌లో ఉన్న ఎంబీయూల వివరాలను చూడగలవు'' అని యూఐడీఏఐ సీఈఓ తన లేఖలో పేర్కొన్నారు.

యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూడీఐఎస్ఈ+) అనేది పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం కింద పనిచేసే ఒక విద్యా నిర్వహణ సమాచార వ్యవస్థ. ఇది పాఠశాల విద్యకు సంబంధించిన అనేక గణాంకాలను సేకరిస్తుంది.

యూఐడీఏఐ,పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగాల ఈ ఉమ్మడి ప్రయత్నం పిల్లల బయోమెట్రిక్స్ ను అప్‌డేట్ చేయడంలో సౌలభ్యాన్ని కల్పించడానికి ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నారు.

కామన్వెల్త్ క్రీడలు-2030 (సీడబ్ల్యూజీ) వేలంలో పాల్గొనాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన క్యాబినెట్

న్యూఢిల్లీ, ఆగష్టు 28:కామన్వెల్త్ క్రీడలు-2030 (సీడబ్ల్యూజీ) వేలంలో పాల్గొనేందుకు బిడ్ సమర్పించాలన్న యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన క్యాబినెట్ ఆమోదించింది. బిడ్ ఆమోదం పొందినట్లయితే.. సంబంధిత మంత్రిత్వ శాఖలు, విభాగాలు, అధికారుల నుంచి అవసరమైన హామీలతో పాటు ఆతిథ్య సహకార ఒప్పందంపై (హెచ్‌సీఏ- హోస్ట్ కొలాబొరేషన్) సంతకం చేయడానికి.. గుజరాత్ ప్రభుత్వానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని (గ్రాంట్-ఇన్-ఎయిడ్) మంజూరు చేసేందుకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

72 దేశాలకు చెందిన క్రీడాకారులు కామన్వెల్త్ క్రీడలలో పాల్గొంటారు. క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడలను నియంత్రించే అధికారులు, పర్యాటకులు, క్రీడలకు సంబంధించిన మీడియా వ్యక్తులు వంటి వారు ఈ భారీ క్రీడా కార్యక్రమానికి హాజరవుతారు. ఇది స్థానిక వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. వారి ఆదాయాలను పెంచుతుంది.

ప్రపంచ స్థాయి స్టేడియంలు, అత్యాధునిక శిక్షణ సౌకర్యాలు, మంచి క్రీడా సంస్కృతిని అందించే ఆహ్వాదా బాద్ ఈ క్రీడల ఆతిథ్యానికి సరైన నగరంగా ఉంటుంది. ప్రపంచంలోనే అతిపెద్దదైన నరేంద్ర మోదీ స్టేడియం.. 2023 ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్‌ను విజయవం తంగా నిర్వహించడం ద్వారా ఇప్పటికే తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది.

భారతదేశంలో సీడబ్ల్యూజీని నిర్వహించటం వల్ల కేవలం క్రీడలకే కాకుండా పర్యాటకం వృద్ధి చెందడం, ఉద్యోగాలను సృష్టించడంతో పాటు లక్షలాది యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది. అంతేకాకుండా స్పోర్ట్స్ సైన్స్, కార్యక్రమాల నిర్వహణ, లాజిస్టిక్స్- ట్రాన్స్‌పోర్ట్ కోఆర్డినేటర్లు, ప్రసారాలు- మీడియా, ఐటీ- కమ్యూనికేషన్లు, ప్రజా సంబంధాలు- కమ్యూనికేషన్లు తదితర రంగాల్లో కూడా పెద్ద సంఖ్యలో నిపుణులు అవకాశాలను పొందుతారు.

ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల దేశ గౌరవం, ఐక్యత భావన బలపడుతుంది. భారీ కార్యక్రమాలను నిర్వహించే విషయంలో దేశానికి అనుభవాన్ని అందిస్తుంది. భారతదేశ మనోధైర్యాన్ని కూడా పెంచుతుంది. ఇది క్రీడలను తమ జీవితంగా ఎంచుకునేందుకు నవతరం క్రీడాకారులనకు స్ఫూర్తినిస్తుంది. దీనితో పాటు అన్ని స్థాయిా క్రీడలలో ఎక్కువ భాగస్వామ్యం ఉండేలా ప్రోత్సహిస్తుంది.

అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై దృష్టి సారించిన జాతీయ సైబర్ ఛాలెంజ్

న్యూఢిల్లీ, ఆగష్టు 28:భారత సైన్యంలో ప్రస్తుత దశాబ్దంలో జరుగుతున్న మార్పులలో భాగంగా, ప్రాదేశిక సైనిక విభాగం ఐఐటీ మద్రాస్, ఇండియన్ ఆర్మీ పరిశోధనా విభాగం (ఐఏఆర్సీ), ,సైబర్‌పీస్ సంస్థలతో కలిసి ఇండియన్ ఆర్మీ టెరియర్ సైబర్ క్వెస్ట్ 2025 జాతీయ స్థాయి పోటీని నిర్వహిస్తోంది. దేశ రక్షణ, సైబర్ భద్రతకు సంబంధించిన వాస్తవ సవాళ్లను ఎదుర్కొనేలా రూపొందించిన ఈ కార్యక్రమం ఢిల్లీలో జరుగుతుంది.

ఈ కార్యక్రమం గురించిన ప్రకటన ఇండియన్ ఆర్మీ వెబ్‌సైట్ (www.indianarmy.nic.in/terriercyberquest/2025.pdf) లో అందుబాటులో ఉంది. సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక రక్షణ సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యారంగం, పరిశ్రమలు, ప్రభుత్వం నుంచి దేశంలోని మేధావి వర్గాన్ని ఒకే వేదికపైకి తీసుకు రావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సైబర్ పోటీ ద్వారా కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, డ్రోన్ టెక్నాలజీ వంటి కీలక రంగాలలో సరికొత్త ఆవిష్కరణలను, భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తారు. సైబర్ ప్రపంచంలో బలమైన రక్షణ వ్యూహం ప్రాముఖ్యాన్ని ఈ కార్యక్రమం ద్వారా వివరిస్తారు. అలాగే, నైపుణ్యం కలిగిన వ్యక్తులు డిజిటల్ యుద్ధభూమిలో యోధులుగా మారాలని మారడానికి పిలుపు ఇస్తుంది.

ఈ పోటీలో భారత్ కోసం మరింత బలమైన వ్యవస్థలను నిర్మించేందుకు కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్(ఎంఎల్) ఆధారంగా రెండు ముఖ్యమైన సవాళ్లు ఉంటాయి. ఇవి ఇందులో పాల్గొనే వారికి జాతీయ భద్రతకు నేరుగా తోడ్పడే ప్రత్యేక వేదికను అందిస్తాయి.

ట్రాక్ వన్: బగ్ హంటింగ్ ఛాలెంజ్ - ఇది ఒక అధిక ప్రాధాన్యత కలిగిన సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్. ఇందులో భాగంగా, బాస్ లినక్స్ సిస్టమ్‌పై 36 గంటల పాటు బగ్ హంట్ నిర్వహిస్తారు. ఫైనల్స్‌కు చేరినవారు, భారత సైన్యం కోసం సిమ్యులేటెడ్ వాతావరణంలో ఉండే ఆపరేటింగ్ సిస్టమ్-స్థాయి లోపాలను కనుగొనాల్సి ఉంటుంది. దీని ద్వారా దేశానికి మరింత బలమైన వ్యవస్థలను నిర్మించడంలో వారు సహాయ పడతారు.

ట్రాక్ టూ: డేటాథాన్ - ఇది డేటా ఆధారిత సవాల్. దేశ రక్షణ, జాతీయ భద్రత కోసం బలమైన సాంకేతిక పరిష్కారాలను కనుగొనడంలో పోటీదారుల సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. పెద్ద డేటాసెట్‌లను ఉపయోగించి ముప్పులను ముందుగా గుర్తించడం, అసాధారణ విషయాలను కనుగొనడంపై 2025 పోటీ ప్రధానంగా దృష్టి పెడుతుంది.

ఈ కార్యక్రమంలో, కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ భద్రత వంటి ఆధునిక అంశాలకు సంబంధించిన సమస్యల ను కూడా వివరిస్తారు. డ్రోన్ ప్రయాణంలో అసాధారణ విషయాలను గుర్తించడం, క్వాంటమ్ టెక్నాలజీతో కూడిన మాల్వేర్/రాన్సమ్‌వేర్‌ను గుర్తించడం వంటి పోటీలు ఇందులో పాల్గొనేవారికి అత్యాధునిక రియల్-టైమ్ డిటెక్షన్ సిస్టమ్స్ ను అభివృద్ధి చేసే అవకాశం కల్పిస్తాయి. ఈ కార్యక్రమం క్వాంటం మెషిన్ లెర్నింగ్‌లో దేశీయ ఆవిష్కరణలను ప్రోత్సహించడం, సునిశితమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడం, జాతీయ భద్రత, రక్షణ సంబంధిత సాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయగల ప్రోటోటైప్ పరిష్కారాలను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

గ్రాండ్ ఫినాలేలో, ట్రాక్ వన్ ఫైనలిస్టులు కీలక మౌలిక సదుపాయాలపై జరిగే దాడి, వాటిని రక్షించడంపై దృష్టి సారించే ఒక దాడి-రక్షణ తరహా సవాల్ లో పాల్గొంటారు. అదే సమయంలో, ట్రాక్ టూ ఫైనలిస్టులు ఏఐ, ఎంఎల్ లను ఉపయోగించి, 36 గంటల్లో పూర్తిగా పనిచేసే డీప్‌ఫేక్ డిటెక్షన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది.

విజేతలను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సత్కరిస్తారు. వినూత్న పరిష్కారాలు, జాతీయ భద్రతకు చేసిన కృషికి గుర్తింపుగా వారికి ఆకర్షణీయ బహుమతులు కూడా ఇస్తారు.

ఆసక్తి ఉన్నవారు ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ www.indianarmy.nic.in/terriercyberquest/2025.pdf ద్వారా రిజిష్టర్ చేసుకోవచ్చు. సెప్టెంబర్ 07, 2025 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.

రోడ్డుపై గుంత.. ఇబ్బందుల్లో ప్రజానీకం.. పట్టించుకోని అధికారులు

కరీంనగర్, ఆగష్టు 28:నిత్యం వందలాది వాహన రాకపోకలతో ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్డుపై గుంత పడింది. ఆ గుంతతో ప్రమాదం పొంచి ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని తొగరాయి నుంచి జెండాపల్లి గ్రామాల మధ్య రోడ్డులో నీళ్లు వెళ్లేందుకు పైపు వేశారు.

కొంత కాలం క్రితం పైపు రంధ్రం పడి పెద్ద గుంతగా ఏర్పడింది. కనుకుల ,మారుతి నగర్, రామునిపల్లి, మంచారామి, తొగర్రాయి గ్రామాల ప్రజలు నిత్యం ఈ దారి వెంటనే దూర భారం తగ్గించేందుకు కదంబపూర్, గట్టేపల్లి, నీరుకుల గ్రామాల మీదుగా గర్రెపల్లికి వెళ్తుంటారు. రాత్రి వేళలో ప్రయాణం చేయడం వల్ల గుంతను గమనించకుండా వెళ్తే ప్రమాదం తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు పలుమార్లు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంత పుడ్చి వేయించాలని కోరుతున్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళులు అర్పించిన సీపీఎం నాయకులు

వరంగల్, ఆగష్టు 28:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కదిలించిన ఉద్యమానికి విద్యుత్ అమరవీరుల పోరాటం ఊతమిచ్చిందని సీపీఎం మండల కమిటీ సభ్యులు మినాలాపురం ఎల్లయ్య అన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని నాడు జరిగిన పోరాటంలో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులకు సీపీఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి లను చంద్రబాబు ప్రభుత్వం పొట్టన పెట్టుకుందన్నారు.

నేటికి 25 సంవత్సరాలు గడిచిన అమరవీరుల స్ఫూర్తి వామపక్ష ఉద్యమానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోదాసు సుధాకర్, గంగారబోయిన సమ్మయ్య, ఉప్పల గాలయ్య, రాళ్ల బండి కనకాచారి, కొమ్ము శిరీష రామగల్ల సుహాసిని, సీనియర్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో ఫోన్లో మాట్లాడిన ఫిన్లాండ్ అధ్యక్షుడు శ్రీ అలెగ్జాండర్ స్టబ్

న్యూఢిల్లీ, ఆగష్టు 28:ఫిన్లాండ్ అధ్యక్షుడు శ్రీ అలెగ్జాండర్ స్టబ్ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో ఈ రోజున టెలిఫోన్లో మాట్లాడారు.

ఉక్రెయిన్ సంఘర్షణకు పరిష్కారం అంశంపై యూరోప్, అమెరికా, ఉక్రెయిన్ నేతలు ఇటీవల నిర్వహించిన సమావేశాలపై అధ్యక్షుడు శ్రీ స్టబ్ తన ఆలోచనలను శ్రీ మోదీకి తెలిపారు.

ఈ సంఘర్షణకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే యత్నాలతో పాటు శాంతి, సుస్థిరత్వాలను సాధ్యమైనంత త్వరలో పునరుద్ధరించే విషయంలో భారత్ ఎప్పుడూ మద్దతునిస్తోందని ప్రధానమంత్రి శ్రీ మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

భారత్-ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని కూడా నేతలు సమీక్షించారు. క్వాంటమ్ టెక్నాలజీ, 6జీ, కృత్రిమ మేధ, సైబర్ భద్రతలతో పాటు స్థిరత్వం సహా సరికొత్తగా తెర మీదకు వస్తున్న రంగాల్లో ఉభయ దేశాల భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలన్న అంశంపై నిబద్ధతను ఇద్దరు నేతలూ పునరుద్ఘాటించారు.

ఇరు పక్షాలకు ప్రయోజనకరంగా వీలయినంత త్వరలో భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తుదిరూపును ఇవ్వాలనీ, ఈ అంశంలో ఫిన్లాండ్ మద్దతును అందిస్తుందని అధ్యక్షుడు శ్రీ స్టబ్ పునరుద్ఘాటించారు. భారత్ వచ్చే సంవత్సరంలో నిర్వహించనున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ విజయవంతం కావడానికి తాము మద్దతిస్తామని కూడా శ్రీ స్టబ్ ఉద్ఘాటించారు.

వీలు చూసుకొని సాధ్యమైనంత త్వరలో భారత్‌లో పర్యటించేందుకు రావాల్సిందిగా అధ్యక్షుడు శ్రీ స్టబ్‌ను ప్రధానమంత్రి ఆహ్వానించారు. తరచూ సంప్రదింపులను కొనసాగించేందుకు ఇరువురు నేతలూ అంగీకరించారు.

స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితాపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆగష్టు 28: స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులతో ఇవాళ నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడిన కేటీఆర్, ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుందన్నారు కేటీఆర్.

ఎమ్మెల్సీలు డాక్టర్ దాసోజు శ్రవణ్, ఎల్ రమణతో పాటు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ భరత్ కుమార్‌లతో కేటీఆర్ కమిటీ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా ముసాయిదాలో ఏమన్న అవకతవకలు, అక్రమాలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ రోజు నుంచే గ్రామస్థాయిలో ఓటర్ల జాబితా తయారీ ప్రారంభమవుతుందని, ఈనెల 29న జిల్లాస్థాయిలో, 30వ తేదీ నుంచి మండల స్థాయిలో ఎన్నికల సంఘం అధికారులతో రాజకీయ పార్టీల సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ సమావేశాలకు పార్టీ జిల్లా స్థాయి నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు లేదా పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశాల అనంతరం అధికారుల నుంచి ముసాయిదా ఓటర్ల జాబితాను వెంటనే సేకరించి, దాన్ని గ్రామశాఖ నాయకులకు పంపాలని సూచించారు. ఓట్లు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓట్లు గల్లంతైనట్లు తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆగష్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికంగా అభ్యంతరాలను నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను మీడియా సమావేశాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని, సెప్టెంబర్ 2న ప్రచురించే తుది జాబితాలో అందరి ఓట్లు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.

రైతులకు అన్యాయం

అమరావతి, ఆగష్టు 28: రైతులను వివిధ రూపాలలో యూరియా, గిట్టుబాటు ధర, పత్తి దిగుమతి లాంటి విషయాలలో అన్ని కోనాలలో మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టం డని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం కర్నూలు నగరంలోని కొత్తబస్టాండ్ ఇందిరా గాంధీ నగర్ లో ఉన్న సుందరయ్య భవన్ లో సిపిఎం జిల్లా కమిటి సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి యస్ రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి మాట్లాడారు.

ఈసందర్భంగా సీపీఎం నేతలు మాట్లాడుతూ ఢిల్లీ ఎర్రకోట నుండి ఆగస్టు 15న దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాటల శబ్దం ఆగక ముందే కేంద్ర ఆర్థిక శాఖ రైతుల పై భారాలు వేసే ప్రయత్నం చేసిందని, ఈ మేరకు పత్తిపై దిగుమతి సుఖం తగ్గిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో బాగా పత్తి పండించే జిల్లా కర్నూలు జిల్లా అని, దానివల్ల బాగా నష్టపోయే జిల్లా కూడా కర్నూలే అన్నారు.

విదేశాల నుండి దిగుమతయ్యే పత్తిమీద ఉన్న 11శాతం సుంకాన్ని రద్దు చేయడం ద్వారా ఇబ్బడి ముబ్బడిగా పత్తి దిగుమతి అయి, దేశంలోని పత్తి రైతులను నాశనం చేస్తుందన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కు కేంద్ర రాష్ట్ర పాలకులే కారణమన్నారు. కేంద్రం బడ్జెట్లో ఎరువుల ధరల మీద సబ్సిడీ తగ్గించిందని, దీనివల్ల సబ్సిడీ మీద పెట్టే నిధులు తగ్గిపోతాయన్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్ కు ఆశపడి రాష్ట్రం ప్రకృతి వ్యవసాయం పేరుతో ఎరువులు వాడకండి అంటుందని వాడకండి అంటే వినరు కాబట్టి ఎరువులే లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.

అధికార పార్టీ నాయకులే యూరియాను మళ్లిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అనేకచోట్ల రైతుల చేతుల్లో ఉన్న వందల ఎకరాల సాగు భూమి ని వివిధ కారణాలు చెప్పి, పరిశ్రమల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు దారా దత్తం చేస్తుందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి అంటూ కేకలు పెట్టిన పాలకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత దేన్నయితే అవినీతి అన్నారో దాన్నే అత్యంత వేగంగా అమలు చేస్తున్నారన్నారు.

నెల్లూరు జిల్లా కరేడులో 16 వేల జనాభా, 18 గ్రామాలు, 11 వేల ఎకరాల భూమి ఉంటే భూమి నం త ఒక్క శిరిడి సాయి కంపెనీకి అప్పజెప్పారన్నారు. రైతులంతా భూములు కాపాడుకోవడం కోసం పోరాడుతుంటే నిర్బంధాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగిస్తుందన్నారు. రైతులందరికీ యూరియా సరఫరా కోసం, గిట్టుబాటు, దిగుమతి సుంకాల ఎత్తివేత, రైతుల భూములు లాక్కోవడానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి నిర్మల, ఎండి ఆనంద్ బాబు, జి రామకృష్ణ, కె వెంకటేశ్వర్లు, కె.వి నారాయణ, టి రాముడు, ఎండి అంజి బాబు, జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, కె అరుణ, ఎం రాజశేఖర్, విజయ్, లింగన్న, లక్ష్మన్న, నగేష్, గురు శేఖర్, నరసింహ, వీరశేఖర్, హనుమంతు, గోవిందు, మోహన్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయని ప్రభుత్వాన్ని తరమికొట్టాలి

కొల్లాపూర్, ఆగష్టు 28: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తరమికొట్టాలని బీజేపీ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ డిమాండ్ చేశారు. గురువారం కొల్లాపూర్ తహసీల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేయి పార్టీ చేతులెత్తేసిందని ఆరోపించారు.

కల్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం హామీ ఏమైందని, పింఛన్లు రూ.2 వేల నుంచి రూ. 4 వేలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చి

తెలంగాణ... కర్ణాటక... బీహార్... అస్సాం రాష్ట్రాల కోసం 3 మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు సహా గుజరాత్‌లోని కచ్‌లో దూర ప్రాంతాలను అనుసంధానించే ఒక రైలు మార్గానికి మంత్రిమండలి ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 28:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇవాళ సమావేశమైన కేంద్ర మంత్రిమండలి తెలంగాణ సహా దేశంలోని 5 రాష్ట్రాలకు ప్రయోజనం చేకూర్చే 4 రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.

ఈ ప్రాజెక్టులతో ప్రయాణిక-వస్తు రవాణా రెండింటి రవాణా సజావుగా, వేగంగా సాగుతుంది. అంతేగాక ప్రయాణ సౌలభ్యంతోపాటు అనుసంధానం కూడా మెరుగుపడుతుంది. మరోవైపు రవాణా సంబంధిత వ్యయం సహా చమురు దిగుమతులపై పరాధీనత కూడా తగ్గుతుంది. ముఖ్యంగా కర్బన ఉద్గారాలు గణనీయంగా తగ్గడానికి ఈ ప్రాజెక్టులు దోహదం చేస్తాయి. మొత్తం మీద రైలు రవాణా కార్యకలాపాల సామర్థ్యం పెరగడంతోపాటు ఈ మార్గాల నిర్మాణంలో దాదాపు 2,51,00,000 లక్షల పనిదినాల మేర ఆయా ప్రాంతాల నివాసులకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది.

తెలంగాణ, కర్ణాటక, బీహార్, అస్సాం రాష్ట్రాల పరిధిలోని 3 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులతో ప్రధానంగా అనుసంధానం మెరుగుపడుతుంది. వీటిలో తెలంగాణ-కర్ణాటక (ఆకాంక్షాత్మక జిల్లా కలబురిగి సహా) రాష్ట్రాల పరిధిలోని సుమారు 3,108 గ్రామాల్లో దాదాపు 47.34 లక్షల జనాభాకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ రెండు రాష్ట్రాల మధ్య 173 కిలోమీటర్ల పొడవైన సికింద్రాబాద్ (సనత్‌నగర్) - వాడి మార్గంలో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి రూ.5012 కోట్లు వెచ్చిస్తారు. ఇది పూర్తి కావడానికి 5 సంవత్సరాలు పడుతుంది. ఇక బీహార్‌లో 53 కిలోమీటర్ల పొడవైన భాగల్పూర్ - జమాల్పూర్ 3వ లైన్ నిర్మాణానికి రూ.1156 కోట్లు వెచ్చిస్తారు.

అస్సాం పరిధిలో రూ.3634 కోట్లతో చేపట్టే 194 కిలోమీటర్ల పొడవైన ఫర్కేటింగ్ - న్యూ తీన్‌సుకియా డబ్లింగ్ పనుల పూర్తికి నాలుగేళ్లు పడుతుంది.

గుజరాత్‌లోని కచ్ పరిధిలో ప్రతిపాదిత కొత్త మార్గంతో సుదూర ప్రాంతాలకు అనుసంధానం మెరుగవుతుంది. దీనిద్వారా రాష్ట్రంలోని ప్రస్తుత రైల్వే నెట్‌వర్క్‌కు 145 రూట్ కిలోమీటర్లు అదనంగా పెరగడంతోపాటు రూ.2,526 కోట్లతో 164 ట్రాక్ కిలోమీటర్ల మార్గం ఏర్పడుతుంది.

ఈ ప్రాజెక్టు సుమారు 3 సంవత్సరాల్లో పూర్తి కానుండగా రాష్ట్రంలో పర్యాటక రంగానికి ఉత్తేజం లభిస్తుంది. అలాగే ఉప్పు, సిమెంట్, బొగ్గు, క్లింకర్, బెంటోనైట్ రవాణా నదుపాయం కలుగుతుంది. వ్యూహాత్మక ప్రాముఖ్యంగల ఈ మార్గం ప్రధానంగా 'రాన్ ఆఫ్ కచ్'ను అనుసంధానిస్తుంది. అలాగే హరప్పాలోని ధోలావీర, కోటేశ్వర్ ఆలయం, నారాయణ్ సరోవర్-లఖ్‌పత్ కోట తదితరాలు కూడా ఈ నెట్‌వర్క్ పరిధిలోకి వస్తాయి. కొత్తగా 13 రైల్వే స్టేషన్లు నిర్మితం కానుండగా, 866 గ్రామాల్లోని దాదాపు 16 లక్షల జనాభాకు ప్రయోజనం కలుగుతుంది.

రైలు మార్గాల సామర్థ్యం పెరగడం వల్ల రవాణా సదుపాయం గణనీయంగా పెరుగుతుంది. దీంతో భారత రైల్వేలకు మెరుగైన కార్యాచరణ సామర్థ్యం, సేవలవరంగా విశ్వసనీయత పెరుగుతాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నవ భారత్ దృక్కోణానికి అనుగుణంగా ఈ ప్రతిపాదిత మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టుల వల్ల కార్యకలాపాల క్రమబద్ధీకరణ సహా రద్దీ కూడా తగ్గుతుంది. ఆయా ప్రాంతాల్లో సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజానీకం ఉపాధి/స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

పీఎం-గతి శక్తి జాతీయ బృహత్ ప్రణాళిక ప్రాతిపదికగా ఈ ప్రాజెక్టులను రూపొందించారు. సమీకృత వ్యూహం, భాగస్వామ్య సంస్థలతో సంప్రదింపుల ద్వారా సిద్ధం చేసిన ఈ ప్రణాళిక ప్రధానంగా బహుళ-రవాణా సాధన అనుసంధానం, రవాణా సంబంధిత సదుపాయాల సామర్థ్యం పెంపుపై దృష్టి సారించింది. మొత్తం మీద తెలంగాణ, కర్ణాటక, బీహార్, గుజరాత్, అస్సాం రాష్ట్రాల్లో 13 జిల్లాల పరిధిలో చేపట్టే ఈ 4 ప్రాజెక్టులు భారత రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌కు దాదాపు 565 రూట్ కిలోమీటర్ల మేర అదనంగా జోడిస్తాయి.

బొగ్గు, సిమెంట్, క్లింకర్, ఫ్లైయాష్, స్టీల్, కంటైనర్లు, ఎరువులు, వ్యవసాయ సామగ్రి, పెట్రో ఉత్పత్తులు వగైరాల రవాణాకు ఇవి ప్రధానంగా దోహదం చేస్తాయి. సామర్థ్యం పెంపు పనుల వల్ల ఏటా 68 మిలియన్ టన్నులు (ఎంటీపీఏ) మేర అదనంగా సరకు రవాణా అవుతుంది. రైలు మార్గాలు పర్యావరణ హితం, ఇంధన పొదుపు సామర్థ్యం గలవి కాబట్టి, వాతావరణ మార్పు లక్ష్యాల సాధనలో తోడ్పడతాయి. దీంతోపాటు రవాణా సంబంధిత వ్యయాల తగ్గింపు, చమురు దిగుమతి (56 కోట్ల లీటర్లు) తగ్గుదల, కర్బన ఉద్గారాల (360 కోట్ల కిలోల మేర) తగ్గింపులో సహాయపడుతుంది. ఇది 14 కోట్ల మొక్కల పెంపకానికి సమానం.

బొగ్గు, కంటైనర్లు, సిమెంట్, వ్యవసాయ సామగ్రి, ఆటోమొబైల్, పీఓఎల్, ఇనుము-ఉక్కు తదితర వస్తు రవాణాకు కీలక మార్గాల్లో సామర్థ్యం పెంపు ద్వారా రవాణా సదుపాయం మెరుగుపరచడం ప్రతిపాదిత ప్రాజెక్టుల లక్ష్యం. ఇవి సరఫరా శ్రేణిని గరిష్ఠంగా మెరుగుపరచి, ఆర్థిక వృద్ధి వేగం పెంచుతాయని అంచనా.

తిమ్మాపురంలో వాటర్ షెడ్ పనుల పరిశీలన

నల్గొండ, ఆగష్టు 28: అర్వపల్లి మండల పరిధిలోని తిమ్మాపురంలో వాటర్ షెడ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పీడీ, జడ్పీ సీఈఓ వి.వి అప్పారావు గురువారం పరిశీలించారు. నీటి నిల్వ చేయు పనులను పరిశీలించి, వాటర్ షెడ్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అయన వెంట ఎంపీడీఓ గోపి, ఏపీఓ ఉపేందర్, ఈసీ నగేశ్, కార్యదర్శి రమేశ్, లింగయ్య ఉన్నారు.

ప్రజా సంక్షేమం కోసం కీలక నిర్ణయం

అమరావతి, ఆగష్టు 28:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రత్యేక ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. గురువారం సచివాలయంలో జరిగిన ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సమీక్షా సమావేశంలో సీఎం ఈ ఆదేశాలు జారీ చేశారు.

గ్రామ స్థాయిలో సేకరించిన సమాచారంతో ప్రతి కుటుంబం అవసరాలను గుర్తించి, సంక్షేమ పథకాలను నేరుగా, వేగంగా పొందేలా ఒక వ్యవస్థను రూపొందించాలని ఆయన అన్నారు. ఆధార్ కార్డు తరహాలో ఉండే ఈ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ద్వారా.. ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి సమాచారం, ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాల వివరాలు అందుబాటులో ఉంటాయి.

ఈ వివరాలను నిరంతరం అప్‌డేట్ చేస్తూ ఉండాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు.

ప్రభుత్వ పథకాల కారణంగా కుటుంబాలు విడిపోవడం వంటి పరిస్థితులు రాకూడదని అందరికీ సమానంగా లబ్ధి చేకూరేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. అంతేకాకుండా, రాష్ట్రంలో త్వరలోనే పాపులేషన్ పాలసీ ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంగా అమలు చేస్తూ ప్రజల మేలుకోసం విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుంటుందని సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు.. వినాయక నవరాత్రోత్సవాలు ప్రారంభం

-పెద్దపల్లిలో భారీ మట్టి వినాయకుడు.. పూజలు చేసిన భక్తులు

కరీంనగర్, ఆగష్టు 28:ముక్కోటి దేవతల తొలి పూజలందుకునే లంబోదరుడు భక్తులను ఆశీర్వదించేందుకు విచ్చేశాడు. జిల్లా లో బుధవారం గణేష్ నవరాత్రోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణాల తో పాటు ఊరురా.. వాడ వాడలా అందంగా ముస్తాబైన మండపాల్లో గణనాథుడు కొలువుదీరాడు. భక్తులు తొలి రోజు విగ్నేశ్వరుడి ప్రార్థన, ఫల, పుష్ప పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో ముప్పు వాటిల్లే ప్రమాదముందని నిపుణులు హెచ్చరించడంతో ప్రజలు పర్యావరణ హిత మట్టి విగ్రహాలను పూజించేందుకు మక్కువ చూపారు. రెండో రోజు గురువారం గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పలువురు అన్నదానం చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఛత్రపతి యువసేనా ఆధ్వర్యంలో 61 అడుగుల భారీ మట్టి వినాయకుడ్ని ప్రతిష్టించారు. రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద మట్టి గణపతి కావడంతో, దర్శించుకునేందుకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నట్లు యువసేనా అధ్యక్షుడు శివంగారి సతీష్ తెలిపారు.

ఆలేరు నియోజకవర్గంలో చెక్ డ్యాంలను నిర్మించాలి : ఆర్.జనార్ధన్

నల్గొండ, ఆగష్టు 28:ఆలేరు నియోజకవర్గంలోని వాగులపై చెక్ డ్యామ్‌లు నిర్మించాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ అన్నారు. గురువారం వారు స్పందిస్తూ.. వర్షాకాలంలో వాగులు పొంగిపొర్లడంతో వాగులపై చెక్ డ్యామ్‌లు లేకపోవడం వల్ల పలు గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు.

వాగులు దాటుతున్న సమయంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలు ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేయక తప్పదని హెచ్చరించారు.

భారీ వర్షాల వల్ల జిల్లాలో అనేక చోట్ల వాగులు పొంగిపొర్లుతున్న పరిస్థితులలో ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా, వ్యవసాయ పనులు చేసుకోవాలన్నా, పశువులు, జీవాలను మేపేందుకు తోలుకెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. జిల్లాలో భువనగిరి-రామన్నపేట, భువనగిరి నుంచి జగదేవ్‌పూర్, భువనగిరి నుంచి నందనం, నాగిరెడ్డిపల్లి, ఆలేరు నుంచి కొలనుపాక, రఘునాథపురం నుంచి రాజపేట, జిల్లాలో ఇంకా అనేక ప్రాంతాలలో చెక్ డ్యామ్‌లు లేకపోవడం వల్ల ప్రజలు, ప్రయాణికుల రాకపోకలు స్తంభించిపోయినట్లు తెలిపారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగితే వెంటనే సహాయక చర్యలను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కరువు పారద్రోలిన ప్రాజెక్టు కాళేశ్వరం : ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 28:రాష్ట్రంలో కరువు పారద్రోలిన ప్రాజెక్టు కాళేశ్వరం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ అందరూ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మురా గోపాల్‌తో కలిసి వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి వాస్తవాలు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీపై ఉంది. బనకచర్ల, అనుసంధానం పేరిట ఏపీ, కేంద్రం తెలంగాణ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారు.

తెలంగాణ జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవాలు ప్రజలకు తెలవాల్సిన అవసరం ఉంది. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని అంటున్నారు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా దాదాపు 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందింది.

కేవలం రెండు పిల్లర్లు కుంగితే కాళేశ్వరం కుంగిపోయిందని అంటున్నారు. భారీ వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట నిలబడింది, కావాలంటే అక్కడకు వెళ్లి చూద్దామని అధికార పార్టీ నేతలకు వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సీల్డ్ కవర్‌లో ఉండగానే ఏదో జరిగిందని పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్నారు. నివేదికను తప్పుపడుతున్నాం, సెక్షన్ 8బీ ప్రకారం వివరణ కోరలేదు, న్యాయస్థానంలో పోరాడుతున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలు, ప్రయోజనాలను వివరించాల్సిన అవసరం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆధారాలు, గణాంకాలు, సాంకేతిక అంశాలతో ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని సభాపతిని అడిగాం. సభాపతి అందుబాటులో లేరు, కార్యదర్శి తీసుకోవడం లేదు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు శాసన సభాపతి అవకాశం ఇస్తారని కోరుతున్నాం.

పీపీటీకి అవకాశం ఇవ్వకపోతే పక్షపాతంగా వ్యవహరిస్తున్నట్లు భావించాల్సి వస్తుంది.

నిజానిజాలు సమగ్రంగా వివరించేందుకు పీపీటీకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. సభాపతి సమయం ఇస్తే రేపు అయినా కలిసి వినతిపత్రం అందిస్తాం అని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

న్యూ ఢిల్లీలో జరిగిన రెండు రోజుల 'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ (వీవీపీ)'సదస్సులో పాల్గొన్న కేంద్ర హోంశాఖ, సహకార మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, ఆగష్టు 28:రెండు రోజుల వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ (ఎఖ) సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ, సహకార మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యూఢిల్లీలో హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ , సరిహద్దు నిర్వహణ విభాగం దీనిని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ లోగోను కూడా ఆవిష్కరించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, హోం కార్యదర్శి ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, సరిహద్దు నిర్వహణ కార్యదర్శి, వీవీపీ తొలి, రెండో దశలోని సరిహద్దు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, సరిహద్దు రక్షణ కోసం మోహరించిన భద్రతా దళాల డైరెక్టర్ జనరల్‌లు, సంబంధిత జిల్లాల జిల్లా కలెక్టర్లతోపాటు పాటు అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు.

వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ మూడు కీలక అంశాలపై ఆధారపడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన ప్రసంగంలో పేర్కొన్నారు. అవి సరిహద్దు గ్రామాల నుంచి వలసలను అరికట్టడం, సరిహద్దు గ్రామాల్లోని ప్రతి పౌరుడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నూటికి నూరు శాతం అందేలా చూడటం, వీవీపీ కింద ఉన్న గ్రామాలను సరిహద్దు, జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి బలమైన వ్యవస్థగా అభివృద్ధి చేయడం. వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ ఆలోచనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి వివరించినప్పుడు దీనిని దశలవారీగా అమలు చేయాలని ఆయన నిర్ణయించారని అమిత్ షా తెలిపారు. ప్రతి సరిహద్దు గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా,అక్కడ నివసించే ప్రతి పౌరుడికి, వారి జీవితాలను మెరుగుపరచడానికి కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని పథకాలను చేరుస్తారు. అంతేగాక ఈ గ్రామాలను దేశ, సరిహద్దుల భద్రతకు బలమైన సాధనాలుగా అభివృద్ధి చేస్తారు. దేశంలోని చివరి గ్రామాన్ని మొదటి గ్రామంగా గుర్తించడం ద్వారా సరిహద్దు గ్రామాల పట్ల మన దృక్పథాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్చారని అమిత్ షా తెలిపారు.

వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ కింద ముందుగా గుర్తించిన గ్రామాలు రాబోయే సంవత్సరాల్లో దేశం, సరిహద్దుల భద్రతలో కీలక సాధనాలుగా మారుతాయని అమిత్ షా అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రోత్సహించడానికి సంస్కృతిని పరిరక్షించడానికి, మెరుగుపరచడానికి, పర్యాటకం ద్వారా ఉపాధిని కల్పించేందుకు, గ్రామీణ జీవితాన్ని అన్ని విధాలా చైతన్యపరిచేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌లో చేర్చిన గ్రామాల జిల్లా కలెక్టర్‌లు, అన్ని కేంద్ర సాయుధ పోలీసు దళాలు ఈ కార్యక్రమానికి మాత్రమే పరిమితం కాకుండా, దీని లక్ష్యాలను సాధించేందుకు అదనంగా ఏ చర్యలు తీసుకోవచ్చో ఆలోచించాల్సిన బాధ్యత వారిపై ఉందని అమిత్ షా పేర్కొన్నారు. ఈ లక్ష్యాలను చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ సమిష్టిగా పనిచేయడం అవసరమని ఆయన తెలిపారు. ఈ సరిహద్దు గ్రామాలను దేశ భద్రతకుముఖ్య ప్రాధాన్యత కలిగిన సాధనాలుగా మార్చడానికి అందరూ కలిసి పనిచేయడం చాలా అవసరమని తెలిపారు.

వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ లక్ష్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలంటే ప్రభుత్వ పథకాలను 100 శాతం అందించడం పర్యాటకానికి అవసరమైన ప్రజా సౌకర్యాలను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి సహకార సంస్థలను ప్రోత్సహించడం అవసరమని అమిత్ షా పేర్కొన్నారు. హోమ్‌స్టేల వంటి కార్యక్రమాలను సరిహద్దు గ్రామాలకు విస్తరించడం, బుకింగ్‌ల కోసం రాష్ట్ర పర్యాటక శాఖలు సరైన ఏర్పాట్లు చేయడం వల్ల సరిహద్దు గ్రామాల్లోని ప్రతి ఇంటికి ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలతో కలిసి ఈ గ్రామాల గౌరవాన్ని పెంచేందుకు రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖలు కృషి చేయాలని తెలిపారు. ఈ గ్రామాల గౌరవాన్ని నిలబెట్టడానికి రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖలు కృషి చేయాలని, ఈ ప్రయత్నంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని చెప్పారు. గ్రామాల్లో అన్ని సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు ఉంటే, స్థానికులు వలస వెళ్లేందుకు ఇష్టపడరని అన్నారు. పౌరులు తమ గ్రామాలను విడిచిపెట్టకుండా, వలసలను అరికట్టి, గ్రామ జనాభా పెరిగేలా జిల్లా యువ కలెక్టర్లు చూసుకోవాలని హోం మంత్రి అన్నారు.

అరుణాచల్ ప్రదేశ్‌లో వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రాం అమలు చేసిన తర్వాత అనేక సరిహద్దు గ్రామాల్లో జనాభా పెరిగిందని కేంద్రమంత్రి అమిత్‌షా తెలిపారు. గ్రామాల వైపు తిరిగి వలస వెళ్లే ధోరణి సరైన దిశలో సాగుతోందనేది.. దేశంలోని అన్ని సరిహద్దు గ్రామాలకు ఒక సానుకూల సందేశమని చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎర్రకోటపై నుంచి మాట్లాడుతూ.. వలసలు దేశ భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నట్లు అమిత్ షా తెలిపారు. వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌లో చేర్చిన జిల్లాల కలెక్టర్లు ఈ అంశంపై భాధ్యతతో వ్యవహరించి, పూర్తి వివరాలను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పులు దేశ, సరిహద్దుల భద్రతపై నేరుగా ప్రభావం చూపిస్తాయని తెలిపారు. ఇవి భౌగోళిక పరిస్థితుల వల్ల జరుగుతున్నాయని అనుకోరాదని, ఉద్దేశపూర్వకంగా రచించిన వ్యూహంలో భాగంగా జరుగుతోందని స్పష్టంగా తెలిపారు. ఈ అంశంపై రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్ర సాయుధ పోలీసు దళాలుకూడా సమగ్ర దృష్టితో స్పందించాలని హోం మంత్రి పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పథకాలను 100 శాతం పౌరులకు అందించేందుకు జిల్లా కలెక్టర్లు, కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సమన్వయం చేసుకోగలరా లేదా అనే విషయాన్ని పరిగణన లోకి తీసుకోవాలని అమిత్‌షా పేర్కొన్నారు. ఆరోగ్యం, క్రీడలు, విద్యా రంగాలలో సీఏపీఎఎలు సహాయం అందించగలవని ఆయన అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో వైబ్రెంట్ గ్రామాల నుంచి పాలు, కూరగాయలు, గుడ్లు, ధాన్యాలు వంటి రోజువారీ నిత్యావసరాలను కొనుగోలు చేయడంలో ఐటీబీపీ ప్రయోగం విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రతి సరిహద్దు గ్రామంలో ఈ ప్రయోగాన్ని అమలు చేయవలసిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ సమన్వయంతో సరిహద్దుల వద్ద మోహరించిన సైన్యం వైబ్రెంట్ గ్రామాలలో ఉపాధిని సృష్టించే బాధ్యతను తీసుకోవాలని అన్నారు.

రక్షణ మంత్రి సమక్షాన విశాఖపట్నంలో 'ఐఎన్ఎస్ ఉదయగిరి... హిమగిరి' మల్టీ-మిషన్ స్టెల్త్ ఫ్రిగేట్‌ల నావికాదళ ప్రవేశం

న్యూఢిల్లీ, ఆగష్టు 28:విశాఖపట్నంలోని నావికాదళ స్థావరంలో ఈ రోజు రక్షణశాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో 'ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి' మల్టీ-మిషన్ స్టెల్త్ ఫ్రిగేట్ (బహుళ ప్రయోజన) యుద్ధనౌకలు నావికాదళ ప్రవేశం చేశాయి. నౌకా నిర్మాణంలో భారత్ సామర్థ్యం నానాటికీ ఇనుమడిస్తోంది, స్వావలంబన దిశగా దేశం ముందడుగు వేస్తున్నదనడానికి ఈ ఘట్టం ఒక నిదర్శనం. దేశీయం గా నిర్మితమైన రెండు ప్రధాన సముద్ర ఉపరితల యుద్ధ నౌకలను ఏకకాలంలో ప్రారంభించడం ఇదే తొలిసారి. రక్షణ మంత్రిత్వశాఖ ప్రారంభించిన 'ప్రాజెక్ట్-17ఎ' కింద ముంబయిలోని మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్), ఐఎన్ఎస్ ఉదయగిరి నౌకను తయారు చేసింది. కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (జీఆర్ఎస్ఈ) ఐఎన్ఎస్ హిమగిరి నౌకను రూపొందించింది.

ఈ సందర్భంగా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ- ఈ నౌకలు భారత సముద్ర భద్రత వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు. సముద్ర కార్యకలాపాల్లో మన దేశ ప్రయోజనాల పరిరక్షణతోపాటు మానవతా సహాయం-విపత్తు ఉపశమన చర్యల్లోనూ ఇవి తోడ్పడతాయని ప్రకటించారు. ఈ రెండు నౌకల జల ప్రవేశంతో భారత్ అనుసరిస్తున్న 'పొరుగుకు ప్రాధాన్యం' (ఇరుగు పొరుగు దేశాలకు ప్రాధాన్యం), 'మహాసాగర్' (పరస్పర-సంపూర్ణ పురోగమనంతో ఈ ప్రాంత దేశాలన్నిటికీ భద్రత-వృద్ధి) విధానాలు మరింత బలోపేతం కాగలవని ఆయన పేర్కొన్నారు. "ఈ యుద్ధనౌకలతో మన నావికాదళ సామర్థ్యం ఇనుమడిస్తుంది. తన సముద్ర సరిహద్దులు రక్షించుకోవడంలో భారత్‌కుగల సంపూర్ణ సామర్థ్యం ప్రస్ఫుటమవుతుంది. ముఖ్యంగా ఏదైనా గడ్డు పరిస్థితి తలెత్తితే తక్షణ స్పందనకు దేశం సర్వసన్నద్ధంగా ఉందనే సందేశం పంపుతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

స్వయంసమృద్ధ నావికాదళం

'ప్రాజెక్ట్-17 (శివాలిక్ క్లాస్) తదుపరి తరం 'ప్రాజెక్ట్-17ఎ' (నీలగిరి క్లాస్) కింద రూపొందుతున్న అత్యాధునిక యుద్ధ నౌకలలో తొలి నౌక 'ఐఎన్ఎస్ నీలగిరి.' ఆ తర్వాత ఇప్పుడు ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి నౌకలలో "మెరుగైన నిగూఢత లక్షణాలు (స్టెల్త్ ఫీచర్స్), రాడార్‌కు దొరకని విశిష్టత (రెడ్యూస్డ్ రాడార్ సిగ్నేచర్స్), అత్యాధునిక నిఘా రాడార్లు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు, ఉపరితలం నుంచి ఉపరితలంలోకి, ఆకాశంలోకి ప్రయోగించగల సూపర్‌సోనిక్ క్షిపణులు, రాపిడ్-ఫైర్ గన్" వంటి వ్యవస్థలు ఉంటాయి. ఈ రెండు కొత్త నౌకలలో 'కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్ ప్రొపల్షన్ ప్లాంట్లు' అత్యాధునిక 'ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' కూడా ఉన్నాయి. వీటివల్ల ఈ నౌకలకు అధిక వేగంతోపాటు ఇంధన పొదుపు సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది.

ఈ రెండూ మన నావికాదళంలోని యుద్ధనౌకల రూపకల్పన విభాగం (డబ్ల్యూడీబీ) రూపుదిద్దిన 100, 101వ యుద్ధనౌకలు కాగా, పూర్తిగా భారత్‌లోనే తయారు కావడం విశేషం. యుద్ధ నౌకలలో స్వదేశీ వ్యవస్థల పాత్

వరదలో చిక్కుకున్న బాధితులు క్షేమం

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బాధితులను కారులో ఎక్కించుకొని ఆసుపత్రికి తరలించిన ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని క్షేమంగా తరలించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లి ఏడుగురు, అక్కడే చిక్కుకుపోగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున సహాయక చర్యలను ముమ్మరం చేసి వారిని ఒడ్డుకు చేర్చారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఒడ్డుకు చేర్చిన బాధితులతో మాట్లాడారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బాధితులను స్వయానా వారి కారులో ఎక్కించుకొని ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వరదల్లో గల్లంతు అయ్యిన నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి వరికి ధైర్యం కల్పించారు. వారి కుటుంబనికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ విఫలం.. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్, ఆగష్టు 28: రైతాంగానికి యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ధర్మారం మండల కేంద్రంలోని సింగల్ విండో వద్ద యూరియా కోసం నిలబడ్డ రైతులను ఆయన గురువారం కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్‌తో రైతులు యూరియా అందడం లేదని మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు రాష్ట్ర మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు సరిపడా యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైనట్లు ఆయన మండిపడ్డారు. యూరియా వరి పొలాలకు సరిపడా వేయని పక్షంలో దిగుబడి తగ్గి రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ పాలన ఎలా ఉండేనో ప్రస్తుతం అదే పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు.

యూరియా కోసం సింగిల్ విండో గోదాముల వద్ద రైతులు చెప్పులు, పాసు పుస్తకాలు క్యూ లైన్ లో పెడితే దాన్ని విపక్ష పార్టీలపై రాష్ట్ర ప్రభుత్వం నెట్టి తప్పించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని, బీహార్ ఎన్నికలకు ప్రచారానికి వెళ్లి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడి రైతులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఈశ్వర్ పేర్కొన్నారు.

టిటిడి ఛైర్మన్ పదవిని అడ్డంపెట్టుకుని బిఆర్ నాయుడు రాజకీయాలు చేస్తున్నారు

-మాజీ మంత్రి భూమన కరుణాకర్ రెడ్డి ధ్వజమెత్తారు

అమరావతి ఆగస్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: టిటిడి ఛైర్మన్ పదవిని అడ్డంపెట్టుకుని బిఆర్ నాయుడు రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి భూమన కరుణాకర్ రెడ్డి ధ్వజమెత్తారు.టిటిడి భూములను టూరిజం శాఖకు ఎందుకు బదలాయిస్తున్నారు? అని అత్యంత విలువైన భూములను టూరిజం శాఖకు ఎందుకు ఇస్తున్నారని భూమన ప్రశ్నించారు.

టిటిడి ఛైర్మన్ గా బిఆర్ నాయుడు ఉండడం హిందువుల దురదృష్టం అని వైసిపి మాజీ మంత్రి భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. బిఆర్ నాయుడు వైఎస్ఆర్ సిపి నేతలపై నిరంతరం దూషణలకు దిగుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా భూమన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ నాయుడు వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని మండిపడ్డారు. తన ప్రశ్నలకు బిఆర్ నాయుడు ఇప్పటి వరకు సమాధానం చెప్పలేదని, టిటిడి భూములపై బిఆర్ నాయుడు నుంచి ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. బిఆర్ నాయుడు అరాచకాలపై పోరాటం చేస్తూనే ఉంటామని, బిఆర్ నాయుడు బెదిరింపులకు భయపడమని సూచించారు. టిటిడి ఛైర్మన్ గా బిఆర్ నాయుడు పదవి శాశ్వతం కాదని, తప్పుడు ప్రచారాలకు బిఆర్ నాయుడు బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు. క్విడ్ ప్రో కింద బిఆర్ నాయుడుకు టిటిడి ఛైర్మన్ పదవి వచ్చిందని, తనపై బిఆర్ నాయుడు చేసే ఆరోపణలకు సిబిఐ విచారణకు సిద్ధం అని భూమన కరుణాకర్ రెడ్డి సవాల్ విసిరారు.

వర్షాలపై రాజకీయాలు చేయొద్దు

-వరదలో ఆస్తులు నష్టపోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది

- అన్ని టిపిసిసి కార్యదర్శి గజ్జల కాంతం విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); వర్షాల పై రాజకీయాలు చేయొద్దని,వరదలో ఆస్తులు నష్టపోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని టిపిసిసి కార్యదర్శి గజ్జల కాంతం విజ్ఞప్తి చేసారు.

వర్షాలు అధికంగా కురిసి ఉధృతంగా వరదలు వస్తున్నాయిఈ సమయంలో రాజకీయాలు చేయొద్దు అని అన్ని పార్టీలను కోరుతున్నానుమా ముఖ్యమంత్రి,మంత్రులు ఎప్పటికప్పుడు అధికారులతో వరదలపై సమీక్ష చేస్తున్నారువరదలో ఆస్తులు నష్టపోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సహాయక చర్యల్లో పాల్గొన్నారుప్రజలను కాపాడాల్సి కోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది సినిమా ఇండస్ట్రీ,బిజినెస్ మాన్ స్పందించి ఆదుకోవాలి ఆయన కోరారు.

కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డి ఈ సమయంలో రాజకీయాలు చేయకండి....చేతనైతే కేంద్రం నుండి సహాయం చేయండిహరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని,వర్షాలు అనేది పకృతి పైన ఆధారపడి ఉంటుందిబిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్లో వర్షాలు వచ్చాయి....ఆ సమయంలో మేము రాజకీయాలు చెయ్యలేదన్నారు.

డీజేలకు ఎలాంటి అనుమతి లేదు : సీఐ నరహరి

హైదరాబాద్, ఆగష్టు 28:రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలతోపాటు గణనాథున్ని నిమజ్జనం చేసే వరకు ఎలాంటి డీజేలకు అనుమతి లేదని కేశంపేట సీఐ నరహరి అన్నారు. మండలంలోని డీజే నిర్వహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.

డీజేలకు ప్రభుత్వం ఎలాంటి అనుమతి ఇవ్వలేదని, ఎవరైనా డీజేపీలను ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి వస్తే సీజ్ చేస్తామన్నారు. చెరువులు, కుంటల్లో వినాయకులను నిమజ్జనం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారుల సలహాలు పాటిస్తూ నిమజ్జనం చేయాలన్నారు.

ఎఫ్ఎల్ఎన్ అమలులో ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలదే కీలక పాత్ర

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ఆగష్టు 28:ప్రభుత్వ పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమర్సీ (ఎఫ్ఎల్ఎన్) అమలులో ఆయా మండలాల ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులదే కీలక ప్రాత అని, కావునా పట్టీషంగా అమలు చేసి విద్యార్థులందరు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నల్లగొండలోని కలెక్టరేట్‌లో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులతో ఉచిత నోటు, పాఠ్య, వర్క్ బుక్స్, యూనిఫామ్స్, ఉపాధ్యాయులు ఎఫ్ఆర్ఎస్ హాజరు తదితర అంశాలపై గురువారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ అసెస్‌మెంట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని గుర్తించి రాబోయే డిసెంబర్ నాటికి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచాలని సూచించారు. అదే విధంగా మండల సమీక్ష సమావేశాల నిర్వహణ, కృత్రిమ మేధ ఆధారిత అభ్యసనాన్ని మెరుగుపర్చాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు కనీస సామార్థ్యాలు సాధించేలా ఎంఈఓలు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలను ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు నిబంధనల మేరకు ఖచ్చితంగా తనిఖీ చేయాలని, ఉపాధ్యాయులు పాఠశాలల్లో పనితీరు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహణ చేయాలన్నారు.

డీఈఓ బొల్లారం భిక్షపతి మాట్లాడుతూ.. బోధన పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలోనే కొనసాగించాలని, అన్ని స్థాయిల్లో చేయాల్సిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ నాటికి ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు చేసే విధంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రంములో విద్యాశాఖ సమగ్ర శిక్ష సెక్రోటరియల్ అధికారి ఆర్.రామచంద్రయ్య, వీరేంద్ర, రవికుమార్ పాల్గొన్నారు.

చుంచుపల్లిలో భవిత కేంద్రం నిర్మాణ స్థల పరిశీలన

ఖమ్మం, ఆగష్టు 28: చుంచుపల్లి మండల కేంద్రంలో భవిత కేంద్రం భవన నిర్మాణ స్థలాన్ని భద్రాద్రి కొత్తగూడెం డీఈఓ బి.నాగలక్ష్మి గురువారం పరిశీలించారు. భవిత కేంద్రం నిర్మాణానికి గాను స్థల సేకరణకు సంబంధించి ఎంఈఓ బి.బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

భవిత కేంద్ర విద్యార్థుల సామర్థ్యంలను పరిశీలించారు. అలాగే ప్రక్కనే ఉన్న బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. వ్యాయామ శాల స్థలాన్ని, ఖాళీ గా ఉన్న క్వార్టర్లను, పాత ఎంప్లాయి మెంట్ ఆఫీస్ స్థలాలను పరిశీలిం చారు. బాబూ క్యాంప్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి.నీరజ, మండల అభివృద్ధి అధికారి సుభాషిణి, గ్రామ కార్యదర్శి వి.సురేశ్ పాల్గొన్నారు.

దేశంలో 6 తయారీ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి: ప్రధాని

న్యూఢిల్లీ, ఆగష్టు 28:స్వచ్ఛ ఇంధన రంగంలో భారత్ ఆత్మనిర్భర్‌గా మారే దిశలో ఒక కీలక ఘట్టంగా నిలిచిపోనున్న హరిత రవాణా కార్యక్రమాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ గుజరాత్‌లోని హన్సల్‌పూర్‌లో ప్రారంభించారు. గణనాథుని పండుగ వాతావరణం మధ్య 'మేడిన్ ఇండియా' ప్రయాణంలో ఇది కొత్త అధ్యాయంగా ప్రధాని పేర్కొన్నారు. "భారత్‌తో తయారీ, ప్రపంచం కోసం తయారీ" అనే ఉమ్మడి లక్ష్యం వైపు ఇదొక ముఖ్యమైన ముందడుగు అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో తయారయ్యే ఎలక్ట్రిక్ వాహనాలు ఈ రోజు నుంచి 100 దేశాలకు ఎగుమతి అవుతాయని తెలిపారు. దేశంలో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్ తయారీని కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్, జపాన్ మధ్య స్నేహానికి ఈరోజు కొత్త కోణాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. భారత ప్రజలందరితో పాటు జపాన్, సుజుకీ మోటార్ కార్పొరేషన్‌కు తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

భారత్ విజయగాథకు బీజాలు 12-13 సంవత్సరాల కిందటే పడిన విషయాన్ని గుర్తు చేసిన ప్రధాని.. 2012లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మారుతీ సుజుకీకి హన్సల్‌పూర్‌లో భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఆ సమయంలో కూడా ఆత్మనిర్భర్ భారత్, భారత్‌లో తయారీ అనే దార్శనికతలు ఉన్నాయని ప్రధానంగా చెప్పారు. ఆ కాలంలో పడిన తొలి అడుగులే ఇప్పుడు దేశానికి ఉన్న లక్ష్యాలను నెరవేర్చటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్యానించారు.

దివంగత శ్రీ ఒసాము సుజుకీతో తనకున్న జ్ఞాపకాలను మోదీ గుర్తు చేసుకున్నారు. భారత ప్రభుత్వం ఆయనను పద్మవిభూషణ్ అవార్డుతో గౌరవించిందన్నారు. భారత్‌లోని మారుతీ సుజుకీ విషయంలో శ్రీ ఒసాము సుజుకీ కలిగి ఉన్న ప్రణాళికలు విస్తృత స్థాయిలో అమలవటం పట్ల ప్రధానమంత్రి మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

"భారత్ ప్రజాస్వామ్య శక్తినీ, జనాభా విషయంలో సానుకూలతనూ కలిగి ఉంది. దేశంలో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి కూడా ఉంది. ఇది అన్ని పక్షాలకు లాభం చేకూర్చే పరిస్థితిని సృష్టిస్తుంది" అని మోదీ ప్రధానంగా చెప్పారు. 'సుజుకీ జపాన్' కంపెనీ భారత్‌లో వాహనాలను తయారు చేస్తోందని, వీటిని తిరిగి జపాన్‌కు ఎగుమతి చేస్తోందని ప్రధానంగా పేర్కొన్నారు. ఇది భారత్-జపాన్ సంబంధాల శక్తిని మాత్రమే కాకుండా ప్రపంచ కంపెనీలకు భారత్ విషయంలో పెరుగుతోన్న నమ్మకాన్ని కూడా తెలియజేస్తోందని ప్రధాని వ్యాఖ్యానించారు. మారుతీ సుజుకీ వంటి కంపెనీలు 'భారత్‌లో తయారీ'కి ప్రచారకర్తలుగా మారాయని ఆయన పేర్కొన్నారు. వరుసగా నాలుగు సంవత్సరాలుగా మారుతీ సుజుకీ భారతదేశపు అతిపెద్ద కార్ల ఎగుమతిదారుగా ఉందని అన్నారు. నేటి నుంచి ఈవీ ఎగుమతులు కూడా అదే స్థాయిలో ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దజన్ల కొద్దీ దేశాలలో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలు గర్వంగా 'మేడిన్ ఇండియా' అనే లేబుల్‌ను కలిగి ఉంటాయని అన్నారు.

ఎలక్ట్రిక్ వాహన వ్యవస్థలో అత్యంత కీలకమైన భాగం బ్యాటరీ అని చెబుతూ, కొన్ని సంవత్సరాల కింద వరకు భారత్ బ్యాటరీలను పూర్తిగా దిగుమతి చేసుకునేదని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీని బలోపేతం చేసేందుకు భారత్‌లో దేశీయంగా బ్యాటరీ ఉత్పత్తిని ప్రారంభించడం చాలా అవసరమని అన్నారు. ఈ దార్శనికతతోనే 2017లో టీడీఎస్‌జీ బ్యాటరీ తయారీ కేంద్రానికి శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. టీడీఎస్‌జీ తీసుకున్న కొత్త కార్యక్రమం కింద మూడు జపాన్ కంపెనీలు సంయుక్తంగా భారత్‌లో మొదటిసారిగా బ్యాటరీలను తయారు చేస్తాయని ప్రకటించారు. బ్యాటరీ సెల్ ఎలక్ట్రోడ్‌లు కూడా దేశంలోనే స్థానికంగా ఉత్పత్తి అవుతాయని తెలిపారు. ఈ స్థానికీకరణ దేశ స్వావలంబనకు శక్తినిస్తుందని ప్రధానంగా పేర్కొన్నారు. హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహన రంగ వృద్ధిని ఇది వేగవంతం చేస్తుందని అన్నారు. ఈ చరిత్రాత్మక ప్రారంభోత్సవానికి సంబంధించి శుభాకాంక్షలు తెలిపారు.

కొన్ని సంవత్సరాల కింద వరకు ఎలక్ట్రిక్ వాహనాలను కేవలం ప్రత్యామ్నాయంగా చూసేవారని మోదీ అన్నారు. పలు రకాల సవాళ్లకు ఖచ్చితమైన పరిష్కారాలను ఎలక్ట్రిక్ వాహనాలు అందిస్తాయని తాను విశ్వసిస్తున్నట్లు ప్రధానంగా పేర్కొన్నారు. గత సంవత్సరంలో చేపట్టిన సింగపూర్ పర్యటన సందర్భంగా పాత వాహనాలు, అంబులెన్సులను హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని తాను ప్రతిపాదించిన విషయాన్ని గుర్తు చేశారు. దీన్ని సవాలుగా స్వీకరించి కేవలం ఆరు నెలల్లోనే పనిచేసే ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేసినందుకు మారుతీ సుజుకీని ఆయన ప్రశంసించారు. హైబ్రిడ్ అంబులెన్స్ ప్రోటోటైప్‌ను తాను వ్యక్తిగతంగా పరిశీలించినట్లు తెలిపిన ఆయన.. ఈ హైబ్రిడ్ అంబులెన్సులు పీఎం ఈ-డ్రైవ్ పథకానికి సరిపోతాయని అన్నారు. ఈ రూ. 11,000 కోట్ల విలువైన పథకం కింద ఈ-అంబులెన్సుల కోసం కోసం ప్రత్యేక బడ్జెట్టు ఉన్నట్లు తెలిపారు. హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాలు కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయని, పాత వాహనాలను మార్చేందుకు ఆచరణీయమైన పరిష్కారాన్ని అందిస్తాయని ప్రధానంగా పేర్కొన్నారు.

స్వచ్ఛ ఇంధనం, స్వచ్ఛ రవాణా అనేవి దేశ భవిష్యత్తును తెలియజేస్తాయని ప్రధానంగా చెప్పారు. ఈ విషయంలో జరుగుతున్న పనుల వల్ల భారత్ స్వచ్ఛ ఇంధనం, స్వచ్ఛ రవాణా విషయంలో నమ్మకమైన కేంద్రంగా తయారవుతోందని అన్నారు.

ప్రపంచ సరఫరా రవాణా వ్యవస్థ అంతరాయాలతో సతమతమౌతున్న తరుణంలో గత దశాబ్దం కాలంగా భారత్ తీసుకున్న విధాన నిర్ణయాలు అత్యంత ప్రభావవంతంగా పనిచేశాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. 2014లో దేశానికి సేవ చేసే అవకాశం లభించినప్పటి నుంచి ఈ పరివర్తనకు సన్నాహాలు మొదలయ్యాయని తెలిపారు. 'భారత్‌లో తయారీ' కార్యక్రమాన్ని తీసుకురావటం.. ప్రపంచ, దేశీయ తయారీ దారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం గురించి ప్రధానంగా ప్రస్తావించారు. తయారీ రంగాన్ని సమర్థవంతంగా, ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంతో ఉండేలా తీర్చిదిద్దేందుకు భారత్ కృషి చేస్తోందని పునరుద్ఘాటించారు. ఈ దార్శనికతకు అనుగుణంగానే పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా తక్షణం ఉపయోగించుకునే విలువైన (ప్లగ్ అండ్ ప్లే) మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం కింద అనేక రంగాల్లో తయారీదారులకు ప్రయోజనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రధాన సంస్కరణలను తీసుకువచ్చి, పెట్టుబడిదారులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించినట్లు శ్రీ మోదీ తెలిపారు. ఈ సంస్కరణలు భారత తయారీ రంగంలో పెట్టుబడి పెట్టడాన్ని ఇన్వెస్టర్లకు సులభతరం చేశాయని ఆయన అన్నారు. ఈ ప్రయత్నాల ఫలితాలు కళ్లకు కనిపిస్తున్నాయంటూ, ఈ పదేళ్లలోనే భారత్‌లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి సుమారు 500 శాతం మేర పెరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 2014తో పోలిస్తే 2,700 శాతం మేర పెరిగిందనీ, రక్షణ రంగంలో ఉత్పత్తి కూడా గత దశాబ్ద కాలంలో 200 శాతాని కన్నా పెరిగిందనీ ప్రధానమంత్రి చెప్పారు. ఈ విజయం దేశమంతటా రాష్ట్రాలకు ప్రేరణగా నిలుస్తోందని, సంస్కరణలతో పాటు పెట్టుబడి విషయంలో సంస్కరణలను ప్రవేశపెట్టడానికి సంబంధించి రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడి పూర్తి దేశానికి మేలు జరిగిందని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్త పెట్టుబడిదారులను ఆకర్షించడానికి వ్యాపార సౌలభ్యాన్ని పెంచే సంస్కరణలను, అభివృద్ధికి సహకరించే విధానాలను రూపొందించాల్సిందిగా రాష్ట్రాలకు శ్రీ మోదీ విజ్ఞప్తి చేశారు.

"భారత్ ఇక్కడితోనే ఆగిపోదు... ఇండియా చక్కగా రాణించిన రంగాల్లో మరింత ఎక్కువ ప్రావీణ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. ఈ ప్రగతికి ఊతంగా నిలిచేందుకే స్వదేశీ తయారీ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. భారత్ ఇక తన దృష్టిని భవిష్యత్తు అవసరాలను తీర్చగల పరిశ్రమలపై కేంద్రీకరిస్తుందని ఆయన అన్నారు. సెమికండక్టర్ పరిశ్రమ జోరందుకుంటున్న తీరును ఆయన వివరిస్తూ దేశవ్యాప్తంగా ఆరు ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారనీ, దేశంలో సెమికండక్టర్ తయారీని మరింత ముందుకు తీసుకుపోతామనీ వివరించారు.

కీలక ఖనిజాల కొరత కారణంగా వాహన పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపుతోందని శ్రీ మోదీ అన్నారు. ఈ రంగంలో జాతీయ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి 'జాతీయ కీలక ఖనిజాల మిషన్'ను ప్రారంభించిన సంగతిని ఆయన ప్రస్తావించారు. ఈ మిషన్‌లో భాగంగా, కీలక ఖనిజాల్ని గుర్తించడానికి 1200 కన్నా ఎక్కువ అన్వేషణ కార్యక్రమాలను దేశంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నారు.

వచ్చే వారంలో తాను జపాన్ వెళ్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. భారత్- జపాన్ సంబంధాలు దౌత్యబంధాలకు మించినవి. సంస్కృతితో పాటు పరస్పర నమ్మకం బలమైన పునాదిగా నిలిచి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఒక దేశం అభివృద్ధితోనే రెండో దేశం అభివృద్ధి కలిసి ఉందని రెండు దేశాలూ భావిస్తున్నట్లు తెలిపారు. మారుతీ సుజుకీతో మొదలైన ఈ ప్రయాణం ప్రస్తుతం బులెట్ ట్రైన్ వేగాన్ని అందుకొందని శ్రీ మోదీ చెబుతూ భారత్-జపాన్ భాగస్వామ్యానికున్న పారిశ్రామిక సత్తాను వినియోగించుకొనే ప్రధాన కార్యక్రమం గుజరాత్‌లో మొదలైందన్నారు. వైబ్రంట్ గుజరాత్ శిఖరాగ్ర సదస్సును 20 ఏళ్ల కిందట ప్రారంభించినప్పుడు, జపాన్ ఒక కీలక భాగస్తురాలిగా ఉందని ప్రధానమంత్రి గుర్తుచేశారు. గుజరాతీయులు జపాన్ ప్రతినిధులపై చూపిన ఆదరణ అపూర్వమని ఆయన అన్నారు. పరిశ్రమకు సంబంధించిన నియమ నిబంధనలను సులభంగా అర్థం చేసుకొనేందుకు జాపనీస్ భాషలో ప్రచురించినట్లు ఆయన ప్రస్తావించారు. జపాన్ నుంచి వచ్చిన అతిథుల కోసం వారి దేశపు వంటకాలనే ఏర్పాటు చేశారన్నారు. జపాన్ దేశస్థులకు గోల్ఫ్ అంటే ఉన్న మక్కువను దృష్టిలో పెట్టుకొని, ఏడెనిమిది గోల్ఫ్ మైదానాలను రూపొందించారని కూడా ఆయన చెప్పారు. భారత్‌లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం జాపనీస్ భాషలో విద్యాబోధనకు ప్రాధాన్యాన్ని ఇస్తున్నాయని కూడా శ్రీ మోదీ తెలిపారు.

"భారత్ ప్రస్తుత ప్రయత్నాలు భారత్, జపాన్ ప్రజల మధ్య పరస్పర సంబంధాలను బలపరుస్తున్నాయి. నైపుణ్యాభివృద్ధిలోను, మానవ వనరుల పరంగాను ప్రస్తుతం రెండు దేశాలూ తమ తమ అవసరాలను నెరవేర్చుకొనే స్థితిలో ఉన్నాయి" అని ప్రధానమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాల్సిందిగా, ఇరు దేశాల యువజనుల రాకపోకలతో ముడిపడ్డ కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిందిగా మారుతీ సుజుకీ వంటి కంపెనీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

రాబోయే కాలంలో అన్ని రంగాల్లో పురోగమించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. భారత్ 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేందుకు ఈ రోజు ప్రారంభించిన కార్యక్రమాలు పునాది వేస్తాయన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో జపాన్ విశ్వసనీయ భాగస్వామిగా ఉంటుందని తాను నమ్ముతున్నానని చెబుతూ తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్రభాయి పటేల్, భారత్‌లో జపాన్ రాయబారి శ్రీ ఒనో కీచీ, సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధికారులతో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్ సుజుకీ మోటారు ప్లాంటులో రెండు చారిత్రక ఘట్టాలకు ప్రధానమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ రెండు ఘట్టాలూ 'భారత్‌లో తయారీ', 'స్వావలంబన భారత్' విషయంలో ప్రధానమంత్రి తన నిబద్ధతను సూచిస్తూనే కాలుష్యానికి చోటివ్వని రవాణా సాధనాల తయారీలో ప్రపంచ కూడలిగా భారత్ ఎదుగుతోందని చాటుతున్నాయి.

'భారత్‌లో తయారీ' విజయానికి ఒక ప్రధాన ఉదాహరణగా 'ఈ-విటారా'ను ప్రధానమంత్రి ప్రారంభించారు. ఇది సుజుకీ తీసుకువచ్చిన బ్యాటరీతో నడిచే మొదటి విద్యుత్తు వాహనం (బీఈవీ). భారత్‌లో తయారైన బీఈవీలను యూరోప్, జపాన్‌లతో పాటు వంద కన్నా ఎక్కువ దేశాలకు ఎగుమతి చేయనున్నారు. ఈ చారిత్రక మలుపుతో, భారత్ ఇక విద్యుత్తు వాహనాలకు సుజుకీ అంతర్జాతీయ తయారీ కూడలిగా మారినట్లయింది.

గుజరాత్‌లోని టీడీఎస్ లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంటులో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించడం ద్వారా భారత బ్యాటరీ అనుబంధ విస్తారిత వ్యవస్థ తరువాతి దశను కూడా ప్రధానమంత్రి ప్రారంభించినట్లయింది. ఈ ప్లాంటు తోషిబా, డెన్సో, సుజుకీల సంయుక్త సంస్థ. ఈ ప్లాంటు దేశీయ తయారీ స్థాయితో పాటు స్వచ్ఛ ఇంధన నవకల్పనను కూడా పెంపొందించనుంది. ఈ ప్లాంటు ప్రారంభ ఘట్టంతో బ్యాటరీల్లో 80 శాతానికి పైగా భారత్‌లోనే తయారు కానున్నాయి.

పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలి

-పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్

నిర్మల్ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం మునిపెల్లి గ్రామంలో నిన్న వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సంఘటన ప్

'చందమామ మసకేసి పోయే' పుస్తకావిష్కరణ

శ్రీధర రచించిన 'చందమామ మసకేసి పోయే' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డా॥.కె.వి.రమణాచారి. వేదికపై రచయిత శ్రీధర్, సుధామ,జగన్నాథశర్మలు తదితరులు

హైదరాబాద్, ఆగష్టు 28:ఒకప్పుడు చందమామ పత్రికలో వచ్చే కథలు పిల్లలతో పాటు పెద్దలని ఆకట్టుకునేవి అని విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి డాక్టర్ కె వి రమణాచారి అన్నారు. నాటి కథలు నీతి బోధకాలు అని మంచి ప్రవర్తనకు మార్గదర్శనం చేసే విధంగా ఉండేవి అని ఆయన చెప్పారు. మాసబ్ ట్యాంక్ వద్దనున్న డాక్టర్ రమణ నివాస కార్యాలయంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ యువకళా వాహిని నిర్వహణలో శ్రీధర రచించిన 'చందమామ మసకేసి పోయే' కథల సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది ముఖ్య అతిథిగా డాక్టర్ కె వి రమణ సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. సముద్రాల దేవదాసు సినిమా కోసం రాసిన 'కుడి ఎడమైతే పొరపాటు లేదోయి' అనే పాటలోని చరణం చందమామ మసకేసిపోయే ను శ్రీధర్ తీసుకుని ఔచిత్యమైన కథలు రాసారు అని చెప్పారు.

25 కథలలో 'మాటవరుసకెపుడైన , అన్నానా ?' కథయొక్క సారాంశాన్ని పాఠకులకు హత్తుకునేలా వివరించారు. ప్రతి కథా సామాజిక అంశంతో ముడి పడి అర్థవంతమైన ముగింపు ఇచ్చారు అని వివరించారు. యువకళావాహిని అధ్యక్షుడు, సభాధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీధర్ గారు వ్రాసిన ప్రతికథ అంకుశమై చదివేవారి గుండెల్లో చొచ్చుకు పోతుందని ప్రతి కథ సౌగంధికమై అపూర్వపరిమళాలు వెదజల్లు తుందని కొనియాడారు .ప్రముఖ కథా రచయితలు సుధామ , జగన్నాథశర్మలు శ్రీధర కథా రచనలో ఉన్న విశేషాలు సమీక్షించారు. తెలుగు పండితులు ఆచార్య వేణు గ్రంథ పరిచయం చేశారు. తొలుత. సారంగీ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు సుప్రియ చక్రవర్తి తన శిష్య బృందం పావనికుమారి , స్వర్ణలత , హనీషా రెడ్డి చేసిన సంకీర్తనా గానం అందరినీ అలరించింది . యువకళావాహిని ఉపాధ్యక్షులు ఎమ్.ఏ. హమీద్ వందనసమర్పణ చేశారు.

దారుస్సలాంలో మిలాద్ దరూద్ షరీఫ్ కార్యక్రమం విజయవంతం

కరీంనగర్, ఆగష్టు 28: (నేటినిజం ప్రతినిధి) మానవాళికి మార్గాన్ని చూపిన మహనీయుడు.. అజ్ఞానపు అంధకారంలోంచి, ప్రపంచాన్ని వెలికితీసి వెలుగులు నింపిన మహానుభావుడు.. సర్వ మానవాళికి శ్రేయోభిలాషిగా నిలిచే నైతికతలపై వెలుగులు నింపిన గొప్ప ప్రవక్త (మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) అని, ఆయన చూపిన మార్గంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ నడవాలని, వారి సూచనలను అనుసరించి జీవితం గడపాలని సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయినుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ అన్నారు. సున్నీ మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో.. ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన మిలాదున్నబీ సందర్భంగా ఒక లక్షా పాతిక వేల సార్లు దరూద్ షరీఫ్ పఠనం జరిగింది.

ఈకార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ముస్లిలు హాజరయ్యారు. ఈసందర్భంగా మౌలాన అబుల్ కలాం మిస్బాహి, మౌలాన ఖయ్యుమ్ జియాయి మాట్లాడుతూ క్రీస్తు శకం 15వ శతాబ్దంలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రస్తుత గల్ఫ్ దేశాల ప్రతికూల పరిస్థితుల్లో జన్మించారని, ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) క్రీ.శ. ప్రపంచం మొత్తం చీకటి నుండి బయటపడింది. ఆయన మీ జీవితం లోకి తీసుకురావడానికి వచ్చిన వెలుగు యావత్ మానవాళికి ఆదర్శం, ఆయన చూపిన మార్గంలో పయనిస్తే స్వర్గానికి చేరుకుంటారన్నారు. మౌలానా అబుల్ కలాం మిస్బాహి ప్రవక్త (స) అద్భుతాలను, విజయాలను వివరించారు.

హాఫీజ్ యూసుఫ్ ఖురాన్ పఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. హాబీబ్ ఖాద్రి నాత్ చదివిన అనంతరం చివరగా దుఆ జరిగింది. ప్రత్యేకంగా ఎంఐఎం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, మాజీ ఎంపీ, మాజీ ఎంఐఎం అధ్యక్షుడు దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీలకు అల్లాహ్ స్వర్గం ప్రసాదించాలని, ప్రస్తుత ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసిల కోసం ఆయురారోగ్యాలతో ఉండాలని దుఆ చేశారు. సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ప్రతినిధులు, ఎంఐఎం నగర కమిటీ సభ్యులు, మాజీకార్పొరేటర్లు, ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన ఏడుగురు క్షేమం

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు

- కేంద్ర మంత్రి బండి, మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది పర్యవేక్షణ

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించి.. క్షేమంగా తరలించారు. ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారిని క్షేమంగా ఇంటికి తరలించే వరకు విశేష సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని కొనియాడి, వారికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లిన రైతులు జంగం స్వామి, పిట్ల స్వామి, పిట్ల మహేష్, పిట్ల నర్సింలు, ధ్యానబోయిన స్వామి, మరో ఇద్దరు బిసే ప్రదీప్, బిసే ఛాయా అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు.

హెలికాప్టర్ల ద్వారా..× ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారిని హకీంపేటలోనే భారత వైమానిక హెలికాప్టర్లు చేరుకొని క్షేమంగా గమ్యం చేర్చారు.ఎప్పటికప్పుడు పర్యవేక్షణప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారి పరిస్థితి పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేరుకొని క్షేమంగా చేరుకున్న వారిని పరామర్శించారు. క్షేమంగా ఇంటికి..ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయి ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే అక్కడికి చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు అక్కడే ఉన్నారు. లింగన్నపేట లో వాగులో చిక్కుకుపోయిన ప్రవీణ్ ను క్షేమంగా ఒడ్డుకు చేర్చే వరకు కలెక్టర్, ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షించి.. ఎన్డీఆర్ ఎఫ్ బృందానికి సలహాలు సూచనలు అందించారు. గురువారం ఉదయమే మళ్లీ ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్దకు కలెక్టర్, ఎస్పీ చేరుకొని పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించారు. ప్రాజెక్టులో నీటి మట్టం, ఎగువ నుంచి ఎంత వస్తుందని ఆరా తీస్తూ.. ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారికి మనోధైర్యం కల్పించారు. ఏడుగురు క్షేమంగా గమ్యం చేరుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటన విషయం తెలిసి దగ్గరుండి అందరిని క్షేమంగా తరలించడంలో విశేష కృషి చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని, వారికి అధికార యంత్రాంగాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రంలో కరువు పారద్రోలిన ప్రాజెక్టు కాళేశ్వరం : ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 28: రాష్ట్రంలో కరువు పారద్రోలిన ప్రాజెక్టు కాళేశ్వరం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ అందరూ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్‌తో కలిసి వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి వాస్తవాలు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీపై ఉంది. బనకచర్ల, అనుసంధానం పేరిట ఏపీ, కేంద్రం తెలంగాణ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవాలు ప్రజలకు తెలవాల్సిన అవసరం ఉంది. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని అంటున్నారు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా దాదాపు 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందింది. కేవలం రెండు పిల్లర్లు కుంగితే కాళేశ్వరం కుంగిపోయిందని అంటున్నారు. భారీ వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట నిలబడింది, కావాలంటే అక్కడకు వెళ్లి చూడ్డామని అధికార పార్టీ నేతలకు వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సీల్డ్ కవర్‌లో ఉండగానే ఏదో జరిగిందని పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్నారు. నివేదికను తప్పుపడుతున్నాం, సెక్షన్ 8బీ ప్రకారం వివరణ కోరలేదు, న్యాయస్థానంలో పోరాడుతున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలు, ప్రయోజనాలను వివరించాల్సిన అవసరం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆధారాలు, గణాంకాలు, సాంకేతిక అంశాలతో ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని సభాపతిని అడిగాం. సభాపతి అందుబాటులో లేరు, కార్యదర్శి తీసుకోవడం లేదు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు శాసన సభాపతి అవకాశం ఇస్తారని కోరుతున్నాం. పీపీటీకి అవకాశం ఇవ్వకపోతే పక్షపాతంగా వ్యవహరిస్తున్నట్లు భావించాల్సి వస్తుంది. నిజానిజాలు సమగ్రంగా వివరించేందుకు పీపీటీకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. సభాపతి సమయం ఇస్తే రేపు అయినా కలిసి వినతిపత్రం అందిస్తాం అని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

వరద బాధితులకు కేంద్ర బండి సంజయ్ కృషి

-ఐదుగురు క్షేమం

-వరదల్లో గలంతైన నాగం కుటుంబాన్ని పరామర్శ..రూ. లక్ష సాయం

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో వరదల్లో చిక్కుకుపోయిన 5 గురు వ్యక్తులను కాపాడేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిన్నటి నుండి చేసిన క్రుషి ఫలించింది. ఆర్మీ హెలికాప్టర్లను ప్రత్యేకంగా రప్పించి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేసి కాపాడారు. దీంతో ప్రాణభయంతో వరదల్లో చిక్కుకుని బిక్కుబిక్కుమంటున్న బాధితులు క్షేమంగా బయటకు రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు ఆర్మీ హెలికాప్టర్లు వస్తున్నాయనే సమాచారం అందుకున్న బండి సంజయ్ ఈరోజు మధ్యాహ్నం నర్మాలకు చేరుకోవడం, అప్పటికే ఆర్మీ హెలికాప్టర్లు బాధితులను బయటకు తీసుకురావడం చకచకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో నర్మాలకు కేంద్ర మంత్రి చేరుకోగానే క్షేమంగా బయటపడ్డ బాధితులు బండి సంజయ్ వద్దకు వచ్చి తమ ప్రాణాలను కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు నర్మాల గ్రామస్థులతోపాటు అక్కడికి వచ్చిన జనమంతా బండి సంజయ్ ను "రియల్ హీరో" అంటూ అభివర్ణించారు. వారందరికీ అభివాదం చేస్తూ నర్మాల శివారులో పొంగుతున్న పొర్లుతున్న వరద ప్రవాహాన్ని వీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. మరోవైపు వరదల్లో గల్లంతైన నర్మాలకు చెందిన పంపుకాడి నాగయ్య నివాసానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళ్లారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని వారిని ఓదార్చారు. నాగం కుమారుడు సాయికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ధైర్యంగా ఉండాలంటూ భరోసా ఇస్తూ ముందుకు కదిలారు. నిన్నటి నుండి రెస్క్యూ ఆపరేషన్లలో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చేసిన క్రుషి మరువలేనిదన్నారు. నర్మాలలో రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దామోదర సింగ్ ను అభినందిస్తూ కేంద్ర మంత్రి శాలువాతో సన్మానించారు. అంతకుముందు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ "భారీ వర్షాలు, వరదలతో ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. నర్మాల వరదల్లో బాధితులు చిక్కుకుపోయారని తెలిసిన వెంటనే కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కోరిన వెంటనే ఆర్మీ హెలికాప్టర్లను పంపారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో నిన్న రాలేకపోయాయి. ఈరోజు వర్షం కొద్దిసేపు తెరిపి ఇచ్చిన వెంటనే హెలికాప్టర్లు వచ్చి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేశారు. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా లకు ధన్యవాదాలు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు నిన్నటి నుండి కష్టపడి పనిచేస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకించి ఆర్మీ చాపర్లను తెచ్చి బాధితుల ప్రాణాలు కాపాడిన రక్షణ శాఖ అధికారులకు అభినందనలు. ముఖ్యంగా ఎయిర్ కమాండర్ వీఎస్.శైని చేసిన క్రుషి అంతా ఇంతా కాదు. ఆయనకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. ప్రస్తుతమున్న రెండు హెలికాప్టర్లతోపాటు అదనంగా మరో రెండు హెలికాప్టర్లు సిరిసిల్లకు వచ్చాయి. వరద బాధిత ప్రాంతాల్లోని ప్రజలను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి.

ఈ టైంలో దయచేసి రాజకీయాలు వద్దు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సరికాదు. బాధితులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పూర్తిగా సమన్వయంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ముఖ్యమంత్రి, మంత్రులతో నిరంతరం మాట్లాడుతూ పరిస్థితిని అంచనా వేస్తున్నాం." అని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలకు హ్యాట్సాఫ్ చెప్పిన కేంద్ర మంత్రిఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీలను ప్రత్యేకంగా అభినందించారు. నర్మాలకు వచ్చిన కేంద్ర మంత్రిని జిల్లా కలెక్టర్, ఎస్పీ కలిసి పరిస్థితిని వివరిస్తూ తీసుకుంటున్న సహాయ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "జిల్లా కలెక్టర్, ఎస్పీ నిన్నటి నుండి కష్టపడి పనిచేస్తూనే ఉన్నారు. వీళ్లు లేకుంటే భయంతో బాధితులు ఏవైపోయేవారో. వాళ్లకు ఎప్పటికప్పుడు భరోసా ఇస్తూ వారికి అవసరమైన సాయం చేస్తూ ప్రాణాలు కాపాడిన వీరిద్దరికీ హ్యాట్సాఫ్"అని అభినందించారు. నర్మాలలో ఎదురపడ్డ కేటీఆర్ మరోవైపు నర్మాల బాధితులను పరామర్శించి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళుతుండగా మాజీ మంత్రి కేటీఆర్ ఎదురుపడ్డారు. బండి సంజయ్ ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. వాహనం దిగి కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా అంటూ ఒకరికొకరు పలకరించుకున్నారు. కష్టపడుతున్నావంటూ కేటీఆర్ ఈ సందర్భంగా బండి సంజయ్ ను ఉద్దేశించి చెబుతూ నర్మాల బాధితులను పరామర్శించేదుకు కేటీఆర్ వెళ్లిపోయారు. నిన్నటి నుండి నిరంతరం నర్మాల బాధితులను కాపాడేందుకు సంజయ్ యత్నం చేశారు. గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఎగువనుండి ఊహించని విధంగా వరద నీరు రావడంతో నర్మాల వరదల్లో పిట్ల నర్సింహులు, ధ్యానబోయిన స్వామి, పిట్ల మహేశ్, పిట్ల స్వామి, జంగం స్వామి చిక్కుకుపోయారని, సమాచారం వచ్చిన వెంటనే సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు ఫోన్ చేసి పరిస్థితిని వాకబు చేశారు. వరదల్లో చిక్కుకున్నందున వారిని కాపాడే పరిస్థితి లేదని, ఆర్మీ హెలికాప్టర్ సాయం కావాలని, అట్లాగే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దించాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ వెంటనే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఫోన్ చేసి ఆర్మీ హెలికాప్టర్లను పంపించాలని కోరారు. బండి విజ&ఝప్తికి అంగీకరించిన రాజ్ నాథ్ సింగ్ తక్షణమే ఆర్మీ హెలికాప్టర్లను పంపించాలని రక్షణ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన ఎయిర్ కమాండర్ వీఎస్.శైనీ, గ్రూప్ కెప్టెన్ హెచ్ సీ ఛటోపాధ్యాయ హకీంపేట నుండి నిన్న సాయంత్రమే హెలికాప్టర్లను పంపారు. అయితే కొద్దిదూరం వెళ్లిన 2 హెలికాప్టర్లు వాతావరణం అనుకూలి ంచకపోవడంతో వెనుదిరిగాయి. అయితే బాధితులు అధైర్యపడొద్దని, వాతావరణం అనుకూలించిన వెంటనే హెలికాప్టర్లు నర్మాలకు వస్తాయని, ఎయిర్ లిఫ్ట్ చేస్తాయని భరోసా ఇచ్చారు.

"స్మార్ట్స్ఫియర్ టెక్నాలజీస్" కంపెనీ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ఆగస్టు 28: కరీంనగర్‌లో యువ పారిశ్రామికవేత్తలు మరియాల ఆశ్రిత్ స్థాపించిన నూతన స్టార్టప్ కంపెనీ "స్మార్ట్స్ఫియర్ టెక్నాలజీస్" పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. స్మార్ట్స్ఫియర్ టెక్నాలజీస్ ప్రధానంగా బీపీవో సర్వీసులు, డిజిటల్ మార్కెటింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు కృషి చేయనుంది. ఈ స్టార్టప్ ద్వారా స్థానికంగా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, కస్టమర్‌లకు నాణ్యమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని కంపెనీ స్థాపకులు పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, "కరీంనగర్‌లో యువ విద్యార్థులు సాంకేతిక రంగంలోకి ప్రవేశించి స్టార్టప్‌లను స్థాపించడం ఎంతో సంతోషకరమన్నారు. స్మార్ట్స్ఫియర్ టెక్నాలజీస్ అభివృద్ధి చెందుతూ మరింత మంది యువతకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. . ఈ సందర్భంగా కంపెనీ బాధ్యులను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు.

రిఅష్యూర్ 3.0తో కొత్త మైలురాళ్లు సృష్టిస్తున్న నివా బుపా: పరిమితులు లేని కవరేజ్

అమరావతి, ఆగష్టు 28:నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ తన తాజా ఫ్లాగ్‌షిప్ ప్రొడక్ట్ రిఅష్యూర్ 3.0 ను ప్రారంభించింది. ఇప్పటి వరకు ఆరోగ్య బీమా ఉత్పత్తులను రూపొందించిన విధానాన్ని మార్చిపెట్టే ఈ విప్లవాత్మక ఆవిష్కరణలో మొదటిసారిగా అన్ లిమిటెడ్ బేస్ నమ్ ఇన్స్యూర్డ్ అందిస్తోంది. ఇప్పటివరకు ఉన్న నో క్లెయిమ్ బోనస్, ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్లు, రిస్టోరేషన్/రీ-ఇన్‌స్టేట్‌మెంట్, అనుపయోగమైన సమ్ ఇన్స్యూర్డ్‌ను క్యారీ ఫార్వర్డ్ చేసుకోవడం, టాప్-అప్ ప్లాన్లు వంటి అన్ని పద్ధతులను ఇవి అమాన్యంగా మార్చేస్తున్నాయి. ఇదే సమయంలో, కేవలం రక్షణ మాత్రమే కాకుండా వెల్‌నెస్ ఆఫరింగ్‌లతో కూడిన ఆరోగ్య బీమా ఉత్పత్తుల కొత్త యుగానికి నాంది పలుకుతోంది.

సాంప్రదాయ ఆరోగ్య బీమా ఉత్పత్తుల్లో కస్టమర్లు తమ సమ్ ఇన్స్యూర్డ్ సరిపోతుందా అనే ఆందోళనలో ఉంటారు. రిఅష్యూర్ 3.0 ఆ సమస్యను శాశ్వతంగా తొలగిస్తుంది. క్లాసిక్, సెలెక్ట్, ఎలైట్, బ్లాక్ వంటి అన్ని వేరియంట్‌లలో అన్ లిమిటెడ్ బేస్ సమ్ ఇన్స్యూర్డ్ లభిస్తుంది. ప్రతి క్లెయిమ్ ప్రతి సారి అన్ని రకాల వ్యాధులకు కవరేజ్ లభిస్తుంది. అదనంగా, కస్టమర్లు తమ ఇష్టాను సారం రూమ్ కేటగిరీని ఎంచుకోవచ్చు - జనరల్ రూమ్ నుండి ఎలాంటి గదులైనా ఎంచుకోవచ్చు.

రీఅష్యూర్ 3.0 ద్వారా మొదటి రోజు నుంచే 145 రకాల పూర్వస్థితి వ్యాధులకు కవరేజ్ అందుతుంది. ఇంత విస్తృతంగా దే 1 నుంచే పూర్వవ్యాధులను కవరేజ్ చేయడం ఇదే మొదటి సారి. కస్టమర్లు కొంత అదనపు ప్రీమియం చెల్లించి ఈ సౌకర్యాన్ని ఎంచుకోవచ్చు.

ఆసుపత్రి చికిత్సకే పరిమితం కాకుండా, ఆరోగ్య సంరక్షణ చాలా విస్తృతమని గుర్తించి రీఅష్యూర్ 3.0 ప్రత్యేకంగా వెల్‌కన్సల్ట్+ అనే ఆప్షనల్ బెనిఫిట్‌ను అందిస్తోంది.

దీని ద్వారా చెల్లించిన ప్రీమియం మొత్తానికి 5 రెట్లు వరకు ఓపిడీ ఖర్చులకు కవరేజ్ లభిస్తుంది.

ప్రారంభోత్సవం సందర్భంగా నివా బూపా డైరెక్టర్ & చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ భబతోష్ మిశ్రా మాట్లాడుతూ.

''నివా బూపాలో మేము ఎల్లప్పుడూ హద్దులను అధిగమిస్తూ, కస్టమర్లను ముందుంచే వినూత్న ఆవిష్కరణలను ఆరోగ్య బీమా రంగానికి తీసుకురావడానికి కృషి చేస్తూనే ఉన్నాం.

రీఅష్యూర్ 3.0 ద్వారా, మేము అనంతమైన సం ఇన్స్యూర్డ్ కవరేజ్ ను ఎలాంటి పరిమితి లేకుండా అందించడం పట్ల గర్వపడుతున్నాం. ఆరోగ్య సంరక్షణను ఆందోళనలేని అనుభవంగా మార్చే నిజమైన ముందడుగు అని మేము నమ్ముతున్నాం.'' అని అన్నారు.

ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే మూసీ సుందరీకరణ, ఆటల పోటీల మీద రివ్యూలా...

-మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు

మెదక్ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమో మూసీ సుందరీకరణ, ఆటల పోటీల మీద రివ్యూలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. రోమ్ తగలబడుతుంటే ఫిడేలు వాయించినట్లుగా రేవంత్ తీరు ఉందని చురకలంటించారు. హరీష్ రావు ఘటనా స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడారు. నిన్న ఒక మంత్రి హెలికాప్టర్‌ను అత్యవసర పరిస్థితుల్లోనే వాడాలని అంటున్నారని, వాళ్లేమో పెళ్ళికి, బీహార్‌లో రాజకీయాలకు వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలో చిక్కుకొని ఇద్దరు యువకులు మృతి చెందారని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని దుయ్యబట్టారు. వారు కొన్ని గంటల పాటు కరెంట్ పోల్‌ను పట్టుకొని తమను రక్షించాలని వేడుకున్నారని, కానీ సహాయం చేసేవారు లేరన్నారు. సహాయం కోసం ఎదురు చూశారని, జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి తాము సమాచారమిచ్చినా వారు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

తిరుపతి జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం 24 న తానా-మంచి పుస్తకం వారి బహుమతి గెలుచుకున్న ఆర్.సి.కృష్ణస్వామి రాజు నవల 'మునికిష్టడి మాణిక్యం' ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి, ఓ.ఆర్.ఐ., డైరెక్టర్ పి.సి.వెంకటేశ్వర్లు, కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, రచయితలు జొన్నవిత్తుల శ్రీ రామచంద్ర మూర్తి, ఆకుల మల్లేశ్వర రావు, డాక్టర్ బి.లక్ష్మీ ప్రియ, పేట యుగంధర్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar n